

**టాప్ న్యూస్**



## దావూద్ ఇబ్రహీం డ్రగ్స్ పార్టీ

- చిందేసిన బాలీవుడ్ తారలు?
- శ్రద్ధాకపూర్‌కు పోలీసుల షాక్

02





## సీఐడీ విచారణకు రానా, యాంకర్ విష్ణుప్రియ

- మొత్తం 29 మంది టాలీవుడ్ సినీ ప్రముఖులపై కేసులు నమోదైన కేసులు

02



## ఇంటికి పంపకపోతే చచ్చిపోతా..

- బిగ్ బాస్‌కి సంజన వార్నింగ్

02


ANN తెలుగు

Follow: @ANNTELUGU

16-11-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 328 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




**కంది రామచంద్రారెడ్డి**
*వీకెండ్ అనాలసిస్*

## రేవంత్ తొలి టర్మ్.. కేసీఆర్ తొలి టర్మ్ లాగే..

కాంగ్రెస్ శ్రేణుల్లో జూబ్లీహిల్స్ జోష్ నింపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాస్టర్ స్ట్రోక్, రాజకీయ వ్యూహాలతో ప్రతిపక్ష బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరయింది. రకరకాల గందరగోళాలు, ప్రచారాల నడుమ క్యాడర్ నమ్మకం కూడా అనుమానంలో పడుతున్న సందర్భంలో ప్రచారం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారం రోజుల్లో రాజకీయ ముఖచిత్రం మార్చేసి కాంగ్రెస్ పార్టీకి 24వేల పైచిలుకు మెజారిటీ అందించారు. గత ఏడాదిన్నర కాలంగా కారుకూతలతో సోషల్ మీడియాలో యుద్ధం చేస్తున్న బీఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ప్రజలు కోలుకోలేని షాకిచ్చారు. ఇప్పటికీ బీఆర్ఎస్ నేతలు అనేకమంది భ్రమల్లో తేలుతున్నారు. తాము భ్రమపడ్డదే ప్రజలు భ్రమపడాలని, తమ ఆలోచనలే ప్రజల ఆలోచనలని సోషల్ మీడియాలో చెలరేగిపోతున్నారు. గ్రౌండ్ ను విడిచి.. సోషల్ గ్రౌండ్ లో చెలరేగిపోతున్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా తన మెదక్ పర్యటనలో ఇదేవిషయం చెప్పారు. ఇంకా బీఆర్ఎస్ పెద్దలు చాలా మంది తామే అధికారంలో ఉన్నామన్న భ్రమల ప్రపంచంలో ఉంటూ.. రేపో ఎల్లుండో అధికారపీఠం ఎక్కబోతున్నట్లు చెబుతున్నారు. దీనివల్లనే అసలు గ్రౌండ్ తో కనెక్టివిటీ దెబ్బతిన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా చాలా చేయాల్సి ఉన్నది. కానీ బీఆర్ఎస్ నేతల్లో పరివర్తన రానంతకాలం ఆ పార్టీ ఫలితాలు ఆశించడం అత్యాశేనని జూబ్లీహిల్స్ గ్రౌండ్ లో బీఆర్ఎస్ ఫైట్ చూశాక.. స్పష్టంగా చిత్రం కనబడుతున్నది.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్**

ఎడిటోరియల్ పేజీ 4లో



# కాంగ్రెస్‌కు టచ్‌లో గులాబీ ఎమ్మెల్యేలు

## తెలంగాణ పాలిటిక్స్‌లో ప్రకంపనలు

- జూబ్లీహిల్స్ రిజల్ట్స్ మారిన సీన్
- రేవంత్ నాయకత్వంపై పెరిగిన నమ్మకం
- కేటీఆర్ తీరుపై పలువురి నారాజ్
- హైదరాబాద్ నుండి నలుగురు.. జిల్లాలకు చెందిన ఐదుగురు టచ్‌లో ఉన్నారని ప్రచారం
- ప్రస్తుతం బీఆర్ఎస్ కు 27 మంది ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ -మహా :** జూబ్లీహిల్స్ ఫలితం తెలంగాణ పాలిటిక్స్ ను ఒక్కసారిగా మార్చేసింది. ఇంతకాలం బైపోల్ వస్తుందంటూ.. ఎమ్మెల్యేలు వలసపోకుండా కట్టడి చేసిన బీఆర్ఎస్ నాయకత్వం ఇక ఎమ్మెల్యేల విషయంలో గోడ కట్టినా ఆగే పరిస్థితి లేదన్న ప్రచారం పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతోంది. ఎమ్మెల్యేలకు నియోజకవవర్గాల నుండి డెవలప్ మెంట్ ఒత్తిడి ఉండగా, మళ్ళీ గెలవాలంటే.. పనులు చేయడంతో పాటు క్యాడర్ ను కాపాడుకోవడం పెద్దసవాల్ గా మారింది. ఇప్పటికే బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి పదిమంది ఎమ్మెల్యేలు చేరగా, ప్రస్తుతం ఆ పార్టీకి 27మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. గతంలో మెదక్ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు సీఎంను కలవగా, వారిలో ఒకరు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మిగతా ముగ్గురు కాంగ్రెస్ వైపు రాలేదు. అయితే పరిస్థితి అంచనా వేసుకుని కొందరు తిరిగి వస్తామని టచ్ లోకి వచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారముంది. ఇక హైదరాబాద్ నగరానికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని, సిటీలో కాంగ్రెస్ హవా పెరుగుతున్నదని ఆయా నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కేటీఆర్ ఇమేజ్ సిటీలో డ్యామేజ్ అయిందని, ఇప్పటికీ అధికారంలో ఉన్నట్లుగానే నేతల వ్యవహార శైలి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నట్లు ప్రచారం ఉంది. రానున్న వారం రోజుల్లో ఐదారుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించవచ్చని ప్రచారం జరుగుతోంది.

మిగతా 2లో

# నందిపై మహేష్ విశ్వరూపం

## చరిత్రలో నిలిచే వారణాసి టైటిల్ రిలీజ్

- రామాయణ కాలం నాటి కథ.. రాముడిగా మహేష్ అవతారం
- యాక్షన్ సీన్స్ పిచ్చెక్కేలా ఉన్నాయన్న రాజమౌళి తండ్రి విజయేంద్రప్రసాద్
- లక్షమంది అభిమానుల సమక్షంలో.. ఇండియా సెన్సేషన్ గా వారణాసి

**హైదరాబాద్, మహా:** అనుకున్నట్లే.. అభిమాను అంచనాలకు తగ్గట్లుగా వారణాసి అనే టైటిల్ నే రాజమౌళి ఖరారుచేశారు. రామోజీఫిల్మ్ సిటీ లో జరిగిన గ్లోబల్ ట్రాటర్ ఈవెంట్ లో మహేష్‌బాబు లుక్ తో పాటు టైటిల్ గ్లింప్స్ ను కూడా రిలీజ్ చేశారు. గ్లింప్స్ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. విజువల్ వండర్ గా గ్లింప్స్ ను కట్ చేశారు. సినిమా కథ చెప్పకుండానే విజువల్స్ చూపిస్తూ కథను చెప్పుకొచ్చారు.

మిగతా 2లో



# రేవంత్.. భేష్

## ముఖ్యమంత్రి మార్క్ స్ట్రాటజీ ప్లే పట్ల హైకమాండ్ ప్రశంసలు

- ఉప ఎన్నిక గెలుపులో రేవంత్ కీ రోల్ పట్ల ఖర్గే, రాహుల్ కితాబ్
- ఇదే మార్క్ లోకల్ బాడీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కనిపించాలని సూచన
- కాంగ్రెస్ అగ్రనేతలతో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మహేశ్, నవీన్ భేటీ
- నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్‌ను నేతల అభినందనలు




**ఢిల్లీ, మహా:** జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ తనదైన మార్క్ స్ట్రాటజీ ప్లే చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అగ్రనేతలు వావ్.. శభాష్ అని మెచ్చుకున్నారు. జూబ్లిహిల్స్‌లో ఎన్నికల్లో విజయం సాధించడంతో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కీలక నేతలు, నవీన్ యాదవ్‌తో కలిసి ఢిల్లీకి వెళ్లారు. సీఎం రేవంత్ రెడ్డి శనివారం మధ్యాహ్నం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లతో సమావేశమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తెలంగాణ

మిగతా 2లో

# తెలంగాణలో విన్‌గ్రూప్ పెట్టుబడులు


## సీఎం రేవంత్‌రెడ్డితో ఢిల్లీలో విన్ గ్రూప్ సీఈవో భేటీ

రాష్ట్రంలో పరిశ్రమ ఏర్పాటుకు ఆసక్తి.. సీఎంతో చర్చలు సఫలం
తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ఆహ్వానించిన రేవంత్



**ఢిల్లీ, మహా:** వియత్నాంకు చెందిన ప్రముఖ సంస్థ విన్‌గ్రూప్ ఆసియా సీఈఓ ఫామ్ సన్ చౌ శనివారం ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ఆయన తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు స్థాపించడానికి తమకున్న ఆసక్తిని వ్యక్తం చేశారు.

మిగతా 2లో





## ఐబొమ్మ రవికి బొమ్మ చూపిస్తున్న పోలీసులు

- శనివారం ఉదయం రవిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఖాతాలలోని రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు

వివరాలు 8లో

# మోసం చేయడమే హరీష్ నైజం


## ఆయన ద్రోహం వల్లే జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఓటమి

- జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డికి వందల కోట్లు ఎక్కడివి?
- కృష్ణార్జునులు అంటారు... ఒకరిపై ఒకరు కేటీఆర్, హరీష్ బాణాలు వేసుకుంటారు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి సంచలన వ్యాఖ్యలు



**మెదక్, మహా:** బీఆర్ఎస్ లో కృష్ణార్జునులం అంటూ కేటీఆర్, హరీష్ రావులు ట్వీట్లు పెట్టుకుని పరస్పరం సొంత డబ్బాలు కొట్టుకుంటున్నారు గాని..ప్రతిపక్ష నాయకులుగా ప్రజల అంచనాల మేరకు వారు పని చేయడం లేదని, అందుకే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో ఓడిపోయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ బహిష్కృత నేత కల్వకుంట్ల కవిత విమర్శించారు. మెదక్ జిల్లా జనం బాట కార్యక్రమంలో భాగంగా మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ వాళ్లు సోషల్ మీడియాలో ఉద్యమం చేస్తున్నారు తప్ప ప్రజాక్షేత్రంలో పని చేయడం లేదన్నారు. నిజంగానే బీఆర్ఎస్ నేతలు ప్రజల కోసం పని చేసి ఉంటే జూబ్లీహిల్స్ ఫలితాలు మరొలా ఉండేవన్నారు. ప్రతిపక్ష పార్టీ ప్రజల కోసం పనిచేయలేని గ్యాప్ ను తెలంగాణ జాగృతి అందుకుని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై పోరాడుతుందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ ఓటమికి చాల కుట్రలు జరిగాయని..సమయం, సందర్భం వచ్చినప్పుడు వెల్లడిస్తానని కవిత చెప్పుకొచ్చారు.

మిగతా 2లో

# నందిపై మహేష్ విశ్వరూపం

(మొదటిపేజీ తరువాయి)

మహేష్ నట విశ్వరూపం నందిపై మహేశ్వరుడిలా అద్భుతంగా గ్లింప్స్ కట్ చేశారు. ఇక అయిదవ శతాబ్దం వారణాసిలో కథ మొదలై మళ్లీ భవిష్యత్ 2027 లోకి వచ్చి అక్కడినుంచి ఆఫ్రికా అసువులు, వనాంచల్ కి పోయి.. అక్కడ నుంచి త్రేతాయుగంలో ఆగి.. చివరకు మళ్లీ వారణాసిలోకి వచ్చినట్లు చూపించాడు. ఇలా ఒకే గ్లింప్స్ లో ఎనిమిది లోకాలను చూపించాడు. ఇక చివర్లో రుద్రగా మహేష్ ను పరిచయం చేశాడు. రక్తం నిండిన దేహంతో నందిపై.. ఒక చేత్తో త్రిశూలం పట్టుకొని.. ముక్కోపిగా వస్తుంటే.. సాక్ష్యాత్తూ శివుడే.. దిగివచ్చినట్లు కనిపిస్తుంది. మహేష్ లుక్ అయితే అస్సలు నెక్స్ట్ లెవెల్ అని చెప్పొచ్చు. ఎగురుతున్న జుట్టు.. ఉగ్ర రూపంలో మహేష్ ను చూసి ఫ్యాన్స్ ఆనందంలో మునిగి తేలుతున్నారు. ఇక 2027 సమ్మర్ కు రాబోతున్నామని కీరవాణి రిలీజ్ టైం ప్రకటించాడు. ప్రియాంక చోప్రా జోన్స్ కథానాయిక. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. వీరు ఈవెంట్ లో మెరిశారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ, కార్తికేయ నిర్మిస్తున్నారు.



**రాముడిగా మహేష్ బాబు.. లుక్ చూస్తే నాకే గూస్ బంప్స్- రాజమౌళి**

నాకు మొదటి నుంచి రామాయణం, మహాభారతం అంటే చాలా ఇష్టం. మహాభారతం తెరకెక్కించడం నా డ్రీమ్ అని అందరికీ తెలుసు. ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు కూడా రామాయణంలో ముఖ్యమైన ఘట్టాన్ని తీస్తానని అనుకోలేదు. ఈ సినిమా మొదలెట్టేటప్పుడు కూడా రామాయణంలో ముఖ్యమైన ఘట్టం తీస్తున్నానని అస్సలు అనుకోలేదు. కానీ ఒక్కొక్క డైలాగ్ రాస్తుంటే, ఒక్కో సీన్ రాస్తుంటే నేను నేల మీద నడవడం లేదు.. గాల్లో ఉన్నానని అనిపించింది. ఫస్ట్ టైమ్ మహేష్ కి రాముడి వేషం వేసి, ఫొటో షూట్ చేస్తుంటే నాకే గూస్ బమ్స్ వచ్చాయి అంటూ రాజమౌళి సినిమాపై అంచనాలు అమాంతం పెంచేశాడు.

**వారణాసి నా డ్రీమ్ ప్రాజెక్ట్ - మహేష్ బాబు**

'ప్రతి నటుడి జీవితంలో ఒక్కసారి మాత్రమే చేసే సినిమా, పాత్ర ఒకటి ఉంటుంది. నాకు 'వారణాసి' అలాంటిదే' అని మహేశ్‌బాబు అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రఖ్యాత రామోజీ ఫిల్మ్ సిటీలో మూవీ టైటిల్, స్పెషల్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా మహేశ్‌బాబు మాట్లాడారు. తనని, తన సినిమాలను ఆదరిస్తున్న అభిమానులకు చేతులెత్తి నమస్కారం చేశారు. వారి రుణం తీర్చుకోలేనిదని అన్నారు. ''మిమ్మల్ని కలుసుకుని చాలా రోజులైంది. ఇలా ఈ ఈవెంట్‌లో కలుసుకోవడం సంతోషంగా ఉంది. నేను నా వరకూ సాధారణంగా వచ్చేస్తానని చెప్పాను. కానీ, దర్శకుడు రాజమౌళి ఇలా స్పెషల్‌గా మీ ముందుకు తీసుకొచ్చారు. నాన్న కృష్ణగారు ఎప్పుడూ నన్ను ఒక మాట అడుగుతూ ఉండేవారు. 'నువ్వు పౌరాణిక పాత్ర చేస్తే చూడాలని ఉంది' అని చాలా సార్లు అడిగారు. ఈ విషయంలో ఎప్పుడూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు నా మాటలు ఆయన వింటూ ఉంటారు. ఆయన ఆశీస్సులు ఎప్పుడూ మనతోనే ఉంటాయి'' అన్నారు. 'ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. జీవితంలో ఒక్కసారి మాత్రమే వచ్చే ప్రాజెక్ట్. దీనికి ఎంత కష్టపడాలో అంతా కష్టపడతా. అందరూ గర్వపడేలా చేస్తా. మరీ ముఖ్యంగా నా దర్శకుడు రాజమౌళి గర్వపడేలా శ్రమిస్తా. 'వారణాసి' విడుదలైనప్పుడు ఈ మూవీ చూసి, యావత్ దేశం గర్వపడుతుంది. ఇది టైటిల్ ప్రకటన మాత్రమే. ముమ్మందు ఎలా ఉంటుందో మీ ఊహకే వదిలేస్తున్నా. ఇలా ఎప్పుడూ మీ సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా. మీరు చూపే అభిమానానికి 'థ్యాంక్స్' అన్నది చిన్న మాట అవుతుంది. మీరు చూపించే అభిమానం మాటల్లో చెప్పలేను. మీ ఆశీస్సులు, అభిమానం నాతోనే ఉండాలని కోరుకుంటున్నా. ఈ ఈవెంట్ సజావుగా సాగడానికి సహకరించిన పోలీస్‌శాఖకు నా ధన్యవాదాలు' అని అన్నారు.

**ఒక్క యాక్షన్ సీన్ 30 నిమిషాలుంటుంది..**
**చూసి పిచ్చెక్కిపోతారు**
**విజయేంద్ర ప్రసాద్ ఫుల్ హైప్**

'ఇందులోని ఒక యాక్షన్ సీన్ దాదాపు 30 నిమిషాల నిడివిని కలిగి ఉంది. ఇందులోని మహేశ్ బాబు విశ్వరూపం చూసి షాక్ అయ్యాను. ఒక ఎమోషన్ అనాలా, యాక్షన్ అనాలా, ఆవేశం అనాలా.. ఏం అనాలో నాకు తెలియడం లేదు. యాక్షన్ సన్నివేశాలకు డబ్బింగ్ లేదు, సీజీ వర్క్ లేదు, రీ రికార్డింగ్ లేదు.. అయినా సరే మంత్ర ముగ్ధులను చేసి పడేశాడు మహేశ్ బాబు. నేను మర్చిపోలేను.. మీరు కూడా అనుభూతి పొందుతారు.'' అని మహేష్‌బాబు రాజమౌళి మూవీ టైటిల్ టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో రాజమౌళి తండ్రి, రచయిత విజయేంద్రప్రసాద్ మాట్లాడారు. సినిమాకు ఫుల్ హైప్ ఇచ్చారు.

# రేవంత్.. భేష్

## ముఖ్యమంత్రి మార్క్ స్ట్రాటజీ ప్లే పట్ల హైకమాండ్ ప్రశంసలు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ సాధించిన విజయం.. ఎన్నికల్లో చోటు చేసుకున్న అంశాలు, పార్టీ గెలుపు అంశాలను ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాహుల్ గాంధీ.. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా రాహుల్ గాంధీ, ఖర్గేలు.. . లోకల్ బాడీఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలో సీఎం రేవంత్ రెడ్డితో సమాలోచనలు జరిపారు.

**అన్నింటా సీఎం రేవంత్ మార్క్**

ఇక పార్టీ ప్రచార బాధ్యతలను డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి ఆయనే దగ్గరుండి సమన్వయం చేయడం హైకమాండ్ ప్రశంసించింది. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపడం పట్ల కితాబ్ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు చేపట్టారు. కార్నర్ మీటింగ్స్ ఏర్పాటు చేసి రెండేళ్ల పాలనతో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి పనులు, బీఆర్ఎస్ చేస్తున్న వ్యతిరేక ప్రచారాన్ని తిప్పికొట్టి భేష్ అనిపించుకున్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా స్పందించవద్దని పార్టీ నేతలకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో సెటిలర్స్, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లను రాబట్టుకోవడం తనదైన మార్క్ కనిపించారు. అదే తీరును లోకల్ బాడీ ఎన్నికల్లోనూ చూపించాలని సూచించారు. ఈ సెంటిమెంట్ బాగా వర్కౌట్ అయింది. ఇక టీడీపీ శ్రేణులు కూడా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో క్యాడర్ లేదన్న వాస్తవాన్ని రేవంత్ రెడ్డి ముందే గ్రహించారు. అందుకు అనుగుణంగానే పావులు కదిపారు.

# సీఐడీ విచారణకు రానా, యాంకర్ విష్ణుప్రియ

## మొత్తం 29 మంది టాలీవుడ్ సినీ ప్రముఖులపై కేసులు నమోదైన కేసులు

**మహా:** ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో సీఐడీ దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసుకు సంబంధించి ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి, యాంకర్ విష్ణుప్రియ శనివారం సీఐడీ సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో అధికారులు వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేశారు. యాంకర్ విష్ణుప్రియ మూడు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. విచారణలో భాగంగా ఆమె తన బ్యాంకు ఖాతా వివరాలతో పాటు, బ్యాంక్ స్టేట్‌మెంట్లను కూడా సిట్ అధికారులకు సమర్పించినట్లు తెలిసింది. ఈ ప్రమోషన్ల కోసం చేసుకున్న ఒప్పందాలు, వాటి ద్వారా పొందిన ఆదాయంపై అధికారులు ప్రధానంగా దృష్టి సారించారు. ఈ కేసులో మొత్తం 29 మంది టాలీవుడ్ సినీ ప్రముఖులపై కేసులు నమోదయ్యాయి. వీరిలో రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, శ్రీముఖి వంటి వారు ఉన్నారు. రెండు రోజుల క్రితమే నటుడు ప్రకాశ్ రాజ్ కూడా సిట్ ఎదుట హాజరై తన వాంగ్మూలాన్ని ఇచ్చారు.

# కాంగ్రెస్‌కు టచ్‌లో గులాబీ ఎమ్మెల్యేలు

(మొదటిపేజీ తరువాయి)

సుప్రీం విచారణ నేపథ్యంలో నేతలు చేరికల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఒంటిచేత్తో గెలిపించారని, సునాయాసంగా నియోజకవర్గాన్ని టర్న్ చేశారని పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది. దీనికితోడు ఎంఐఎం ఇదే రీతిన కాంగ్రెస్ తో ఉంటే భవిష్యత్తులో తమ గెలుపు కష్టమని కొందరు తట్టాబుట్ట సర్దుకుని రెడీ అవుతున్నట్లు తెలిసింది. కవిత బయటకు వెళ్ళడం, కేటీఆర్, హరీష్ మధ్య వైరుధ్యాలు, కేసీఆర్ బయటకు రాకపోవడం వంటి కారణాలతో పలువురు భవిష్యత్తును వెతుక్కుంటున్నట్లు తెలిసింది. గత ఏడాదిన్నర కాలంగా సోషల్ ప్రచారం, హడావుడి కార్యక్రమాలతో నేతలను నిలువరించిన బీఆర్ఎస్ ఇక ఆపడం అంత ఈజీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదంతా కేసీఆర్, హరీష్ రావు తెచ్చిన సంప్రదాయమేనన్న విశ్లేషణలు నేతలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నుండి ఈ దఫా ఎమ్మెల్యేలు బయటకు వస్తే తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రానున్నాయి. సిటీలో వారం, పదిరోజుల్లో సంచలనాలు చోటుచేసుకునే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ వైపు పదిమంది ఎమ్మెల్యేలు ఉండగా, మరో 14మంది ఎమ్మెల్యేలు వస్తే అనర్హత అంశంపై చర్చ ఉండదు. దీంతో తొమ్మిది, పది కాకుండా ఒకేసారి 14మందిని తీసుకోవాలన్న యోచనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. హైదరాబాద్ నేతల్లో సీఎం రేవంత్ ఇమేజ్ ఒక్కసారిగా పెరగగా, జీహెచ్ఎంసీలోనూ మంచి ఫలితాలు నమోదుచేయాలంటే అధికారపార్టీ మద్దతు తప్పనిసరని పలువురు కార్పోరేటర్ స్థాయి నేతలు తమ ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా జూబ్లీహిల్స్ ఫలితం తెలంగాణ పాలిటిక్స్ ను ఒక్కసారిగా మార్చివేయగా, సీఎం రేవంత్ అసాధ్యాలను సుసాధ్యం చేయగలరని మరోసారి ప్రూవ్ చేసింది.

# ఇంటికి పంపకపోతే చచ్చిపోతా..

## బిగ్ బాస్‌కి సంజన వార్నింగ్

**మహా:** "నేను ఉండలేను సార్... చచ్చిపోతా... ప్రతి రోజూ నేను లోపల 6 సార్లు, బయట 3 సార్లు ఏడుస్తున్నాను. షో మీద మీ మీద నాకు నాపైన కంటే ఎక్కువ రెస్పెక్ట్ ఉంది. కానీ నేను ఇంటికెళ్ళిపోతా పంపించండి. దానికంటే ఎలిమినేట్ అవ్వడానికి రెడీగా ఉన్నాను" అంటూ సంజన వెక్కివెక్కి ఏడ్చింది. సంజన ప్రభాస్ తో పాటు పలు మూవీల్లో నటించింది. కన్నడ నాట హాట్ సంజన ఒక సందర్భంలో సెన్సేషన్ గా నిలిచింది.

# దావూద్ ఇబ్రహీం డ్రగ్స్ పార్టీ

## చిందేసిన బాలీవుడ్ తారలు?

## శ్రద్ధాకపూర్ కు పోలీసుల షాక్

**మహా :** అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం ఇప్పటికీ బాలీవుడ్‌ను శాసిస్తున్నాడా? అంటే అవుననే అంటున్నారు. పలువురు బాలీవుడ్ నటులు నేటికి దావూద్‌తో సంబంధాలు కలిగి ఉన్నారనే ఆరోపణలు గత చాలా కాలంగా వినపడుతున్నాయి. తాజాగా దావూద్ ఇబ్రహీం ఏర్పాటు చేసిన ఒక డ్రగ్ పార్టీల్లో బాలీవుడ్ తారలు పాల్గొన్నారన్న వార్త ఇప్పుడు దేశంలో సంచలనంగా మారింది. ఈ కేసుకు సంబంధించి ముంబై పోలీసుల విచారణలో కీలక అంశాలు వెలుగు చూశాయి. దావూద్ ఏర్పాటు చేసిన పలు డ్రగ్ పార్టీలకు బాలీవుడ్ తారలు నోరా ఫతేహి, శ్రద్ధా కపూర్ సహా ఆమె సోదరుడు సిద్ధార్థ్ కపూర్ హాజరైనట్లు తెలిసింది. ఈ మేరకు శ్రద్ధా కపూర్, నోరా ఫతేహికి ముంబై పోలీసులు నోటీసులు కూడా జారీ చేయనున్నట్లు తెలుస్తోంది.

# దేశ స్ట్రాటజిక్ డిఫెన్స్ హబ్ గా తెలంగాణ

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్

**హైదరాబాద్, మహా:** 2030 నాటికి తెలంగాణను దేశ "ఏరో ఇంజిన్ రాజధాని"గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం ప్రపంచంతో పోటీపడేలా దిగ్గజ పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థల భాగస్వామ్యంతో 'ఏరోస్పేస్, డిఫెన్స్ ఎకోసిస్టమ్' ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్ ను రూపొందిస్తున్నామన్నారు. 'ఎండ్ టూ ఎండ్ ఎకోసిస్టం' కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన పునాదులే ప్రస్తుతం తెలంగాణను దేశ స్ట్రాటజిక్ డిఫెన్స్ హబ్ గా మార్చాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్ మెంట్, ఐఎస్బీ ముంజాల్ ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం గచ్చిబౌలి లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో నిర్వహించిన 'ఎంపవరింగ్ ఆత్మనిర్భర్ భారత్: ఇండియాస్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఏ అండ్ డీ రంగంలో నమోదవుతున్న వేగవంతమైన వృద్ధిని మనకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల వల్ల గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతుందని, ఈ తరుణంలో విశ్వసనీయమైన సరఫరాదారుల కోసం ప్రపంచం ముఖ్యంగా 'భారత్' లాంటి దేశాలవైపు చూస్తోందన్నారు.

# తెలంగాణలో విన్‌గ్రూప్ పెట్టుబడులు

## సీఎం రేవంత్‌రెడ్డితో ఢిల్లీలో విన్ గ్రూప్ సీఈవో భేటీ

### రాష్ట్రంలో పరిశ్రమ ఏర్పాటుకు ఆసక్తి.. సీఎంతో చర్చలు సఫలం

### తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ఆహ్వానించిన రేవంత్



(మొదటిపేజీ తరువాయి)

విన్‌గ్రూప్ తరపున తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) తయారీ యూనిట్లు బ్యాటరీ నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి గల ఆసక్తిని ఫామ్ సన్ చౌ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. ముఖ్యమంత్రి లక్ష్యాలకు అనుగుణంగా, రాష్ట్రంలో సౌర పవన శక్తి ప్రాజెక్టుల విస్తరణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఆయన చర్చించారు. రాష్ట్రంలో ప్రతిపాదిత భారత్ ఫ్యూచర్ సిటీపై సీఈఓ ప్రత్యేక ఉత్సాహం చూపించారు. దాని అభివృద్ధిలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నామని విన్‌గ్రూప్ సంసిద్ధతను తెలియజేశారు.

**తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలి..**

ఈ పెట్టుబడుల ఆసక్తితో, తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ పెట్టుబడుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ముందు చూపుతో కూడిన, పచ్చని, ఆవిష్కరణల నేతృత్వంలో అభివృద్ధిని సాధించే దిశగా ముఖ్యమైన అడుగు వేసింది. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఫామ్ సన్ చౌను విన్‌గ్రూప్ ఛైర్మన్ ఫామ్ నట్ వుయోంగ్‌ను కూడా డిసెంబర్ 8-9 తేదీల్లో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని లాంఛనంగా ఆహ్వానించారు. విన్‌గ్రూప్ సీఈఓ ఫామ్ సన్ చౌ ప్రతిపాదిత భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు దార్శనిక పరిధిని గుర్తించి, దాని అభివృద్ధిలో చురుకుగా పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ చర్చలు తెలంగాణ ప్రభుత్వం సుస్థిర స్వచ్ఛ ఇంధనం విస్తరణపై దృష్టి సారించిన విధానాలకు అనుగుణంగా ఉన్నాయి. తద్వారా రాష్ట్రంలో సుదీర్ఘకాలం ఉండే పారిశ్రామికాభివృద్ధికి ఈ పెట్టుబడులు దోహదపడనున్నాయి.

# ఉత్తరాది చలిగాలులతో...

## తెలంగాణలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ లోకి...

### 3 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉండే అవకాశం...

**హైదరాబాద్, మహా :** ఉత్తరాది నుంచి నిర్విరామంగా వీస్తున్న చలి గాలుల ప్రభావంతో శనివారం ఉదయం హైదరాబాద్ నగరంతో సహా తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. ఉదయం వేళల్లో కొన్ని ప్రాంతాల్లో సింగిల్ డిజిట్ కు ఉష్ణోగ్రతలు దిగిపోయాయి. రాష్ట్ర వాతావరణశాఖ విడుదల చేసిన ముందస్తు హెచ్చరిక ప్రకారం రాబోయే రెండు మూడు రోజుల్లో మరింత చలి ప్రభావం కొనసాగే అవకాశం ఉంది. ఉత్తర ఈశాన్య దిశల నుంచి చలి గాలులు వీస్తుండటంతో శనివారం హైదరాబాద్ నగరంతోపాటు తెలంగాణలో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి. ఉత్తరాది చలిగాలుల ప్రభావం వల్ల రాబోయే రెండు మూడు రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గే అవకాశాలున్నాయని భారత వాతావరణ శాఖ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎ ధర్మరాజు శనివారం చెప్పారు. ఉపరితల గాలులు ఈశాన్య దిశల వైపు నుంచి గంటకు 04 నుంచి 06 కిలోమీటర్ల వేగంతో చలి గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తదుపరి 24 గంటలపాటు ఆకాశం మేఘావృతమై ఉదయం, రాత్రి వేళల్లో పొగమంచు, మబ్బుతో కూడిన పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 30 డిగ్రీల సెల్సియస్, 9 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండే అవకాశం ఉందని ధర్మరాజు వివరించారు. గాలిలో తేమ 0.68 శాతంగా ఉందని ఆయన తెలిపారు.

**హైదరాబాద్‌లో వణికిస్తున్న చలిపులి**

హైదరాబాద్ నగరాన్ని చలిపులి వణికిస్తోంది. హైదరాబాద్ నగరంలోని చార్మినార్, ఖైరతాబాద్, కూకట్ పల్లి, ఎల్ బినగర్, సికింద్రాబాద్, శేరిలింగంపల్లి జోన్లలో చలి తీవ్రత పెరిగిందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని కొన్ని ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని శనివారం ఐఎండీ విడుదల చేసిన వెదర్ బులెటిన్ లో పేర్కొంది. నవంబరు 15వ తేదీ శనివారం ఉదయం 6గంటలకు పటాన్ చెరులో అత్యల్పంగా 9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ లో 9.8 డిగ్రీల సెల్సియస్, రాజేంద్రనగర్ లో 11.6 డిగ్రీల సెల్సియస్, గచ్చిబౌలిలో 11.9 డిగ్రీల సెల్సియస్, బీహెచ్ఈఎల్ లో 12.4 డిగ్రీల సెల్సియస్, మారేడుపల్లిలో 12.6 డిగ్రీల సెల్సియస్, ఆదర్శ నగర్ లో 12.7 డిగ్రీల సెల్సియస్, కుత్బుల్లాపూర్ లో 13.0 డిగ్రీల సెల్సియస్, షాపూర్ నగర్ లో 13.3డిగ్రీల సెల్సియస్ నమోదైందన్నారు. నగర శివార్లలోని గ్రీనరీ జోన్లలో చలిగాలుల ప్రభావం పెరిగింది.

**వణుకుతున్న తెలంగాణ జిల్లాలు**

తెలంగాణలోని పలు జిల్లాల్లో చలిపులి ప్రభావంతో వణుకుతున్నాయి. సంగారెడ్డిలో అత్యల్పంగా 7.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని తెలంగాణ వెదర్ మ్యాన్ బాలాజీ తెలిపారు. కొమురంభీం ఆసిఫాబాద్ లో 8.3, రంగారెడ్డిలో 8.8, మెదక్ జిల్లాలో 9.0, రాజన్న సిరిసిల్లలో 9.1, ఆదిలాబాద్ లో 9.3, కామారెడ్డిలో 9.4, నిజామాబాద్ లో 9.4, నిర్మల్ లో 10.8 , కరీంనగర్ లో 11.5, మంచిర్యాలలో 12 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వెదర్ మ్యాన్ తెలిపారు.

**సింగిల్ డిజిట్ కు చేరిన ఉష్ణోగ్రత**

హైదరాబాద్ నగరంలోని శేరిలింగంపల్లిలో శనివారం ఉదయం ఉష్ణోగ్రత సింగిల్ డిజిట్ కు చేరింది. చలిగాలుల తీవ్రత వల్ల హైదరాబాద్ శేరిలింగంపల్లిలోని సెంట్రల్ యూనివర్శిటీ వద్ద అత్యల్పంగా 8.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇబ్రహీంపట్నంలోనూ 8.8 డిగ్రీల సెల్సియస్ అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. నవంబరు 13 వ తేదీ శుక్రవారం ధూలపల్లి ఫారెస్టు పార్కులో అత్యల్ప ఉష్ణోగ్రత 5.4 డిగ్రీల సెల్సియస్ గా నమోదైందని అధికారులు తెలిపారు. జీడిమెట్ల, ఎస్ ఆర్ నగర్ ప్రాంతాల్లో చలి ప్రభావంతో ప్రజలు వణుకుతున్నారు. చలిమంటలు కాచుకొని చలి నుంచి ఊరట పొందారు. హైదరాబాద్ నగర శివార్లలోని శేరిలింగంపల్లి హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో అత్యల్ప ఉష్ణోగ్రత 8.8 డిగ్రీల సెల్సియస్ ను తాకింది. రాబోయే రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు 9 నుంచి 11 డిగ్రీల సెంటీగ్రేడ్ మధ్య ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధిపతి డాక్టర్ కె.నాగరత్న చెప్పారు. నగర శివార్లలో చలి ఎక్కువగా ఉంటుందని, హైదరాబాద్ సాధారణం కంటే చల్లగా ఉంటుందని ఆమె తెలిపారు. మొత్తానికి ఈశాన్యం నుంచి వేగంగా వీచిన చలి గాలులు తెలంగాణను వణికిస్తున్నాయి. చలిగాలి ప్రభావంతో ఉదయం, రాత్రి వేళల్లో మేఘావృతం, పొగమంచు వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశముందని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రజలు ఈ మార్పులను గమనించి రాత్రి చలికాల సమయంలో అవసరమైన ఉష్ణరక్షణ చర్యలు తీసుకోవడం ముఖ్యం.

## ఏడేళ్ల తర్వాత పెరిగిన చలిగాలుల తీవ్రత

**రాష్ట్రంలో ఏడేళ్ల తర్వాత ఉత్తరాది నుంచి వీచే చలిగాలుల తీవ్రత పెరిగిందని తెలంగాణ వెదర్ మ్యాన్ బాలాజీ తెలిపారు. ఆరు రోజుల క్రితం చలి కాలం ప్రారంభమైనా, గత రెండు రోజులుగా బలమైన చలి గాలులు వీస్తున్నాయని వెదర్ మ్యాన్ చెప్పారు. రాబోయే మూడు రోజుల పాటు బలమైన చలిగాలుల ప్రభావం వల్ల తెలంగాణలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఆయన పేర్కొన్నారు. 2018 వ సంవత్సరం తరహా చలిగాలులు ఈ ఏడాది నవంబరు నెలలో పునరావృతం అవుతున్నాయని బాలాజీ వివరించారు.**

# మోసం చేయడమే హరీష్ నైజం

(మొదటిపేజీ తరువాయి)

హరీష్, గంగుల, నవీన్ రావుల కోసం మారిన ట్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ రెడ్డిపల్లి గ్రామంలో కాళేశ్వరంలో భూములు పోయి నష్టపోయిన రైతులు ట్రిబుల్ ఆర్ లో మరోసారి భూములు పోతున్నాయని, రైల్వే లైన్ లో మరికొందరి భూములు పోయే ప్రమాదం ఉందని కవిత తెలిపారు. రెడ్డిపల్లిలో 56మంది రైతులకు చెందిన ఎకరం, అర ఎకరం భూములు 59ఎకరాలు పోతున్నాయన్నారు. రెడ్డిపల్లికి రాగానే ట్రిబుల్ ఆర్ అనేక వంకలు తిప్పిన తీరు చూస్తేనే కొందరి పెద్దల కోసం అలైన్ మెంట్ మార్చారని అందరికి అర్థమైపోతుందన్నారు.

**హరీష్ రావు 400 ఎకరాల భూముల కోసమే..**

హరీష్ రావు 400 ఎకరాల భూములు, ఫామ్ హౌస్, గంగుల కమలాకర్ 15 ఎకరాల భూముల కోసం, ఎమ్మెల్సీ నవీన్ రావు 18 ఎకరాల భూముల కోసం ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చారని కవిత ఆరోపించారు. ఇదే విషయాన్ని ఇక్కడి రైతులు వెల్లడించారని తెలిపారు. ఇట్లాంటి విషయాలు కేసీఆర్ తెలిస్తే ఊరుకునేవారు కాదని..కేసీఆర్ కళ్లకు గంతలు కట్టి ఇలాంటి పనులు చేసినందుకే మెదక్ లో బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. నర్సాపురంలో స్టేట్ హైవే పక్కన మడిగెలలో ఎస్టీ బాలుర హాస్టల్ నిర్వహిస్తున్నారని , పిల్లలను కాపాడుకోవడం టీచర్లకు కష్టంగా మారిందని..ఆ మడిగలకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి నెలకు రూ.1లక్ష 50వేలు వస్తున్నందునా వాటిలో హాస్టల్ నిర్వహిస్తున్నారని కవిత ఆరోపించారు. ప్రభుత్వం పిల్లల సంక్షేమం కోసం హాస్టల్ భవనం మార్చాలని, కొత్తది నిర్మించాలని డిమాండ్ చేశారు. మెదక్ సమస్యలపై హరీష్ రావు నిర్లక్ష్యం రెడ్డిపల్లి భూ నిర్వాసిత రైతులకు కోటి రూపాయల చొప్పున ఇవ్వాలని లేదా కాళేశ్వరం కాలువ పరిధిలోని 150 ఎకరాల్లో భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్న రైతుల కోరికను ప్రభుత్వం ఆమోదించాలని కవిత డిమాండ్ చేశారు. ఏడుపాయల వనదుర్గ ఆలయ పరిరక్షణకు ఘన్ పూర్ ఆనకట్టు ఎత్తును పెంచాలని, హరీష్ రావు మంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ ప్రభుత్వం 2016లో 43కోట్ల రూపాయలు మంజూరు చేసినప్పటికి పనులు ఎందుకు పూర్తి చేయలేదో ఆయన ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. మెదక్ లో కాళేశ్వరం మూడు ప్యాకెజీలు మొదలు పెట్టి 2,562కోట్లకు 991కోట్లు ఇచ్చారని, భూములు తీసుకుని నీళ్లివ్వడం లేదని, డబ్బులు ఇవ్వడం లేదని రైతులు వాపోతున్నారన్నారు. మెదక్ లో పదేళ్లుగా పెద్ద నాయకులు ఉన్నా ఎందుకు ఆ సమస్యలు పరిష్కారం కాలేదో వారే చెప్పాలన్నారు. పిల్లకొట్టాల వద్ద కేసీఆర్ హాయంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ కాలనీకి కేసీఆర్ కాలనీ పేరు కొనసాగించాలని కవిత కోరారు. రోడ్లు, శ్మశాన వాటిక, ప్రార్థన మందిరాలు, డ్రైనేజీలు ఇక్కడ లేవని..ఇళ్లను అనర్హులకు ఇవ్వడంతో తాళాలు వేసి ఉంటున్నాయని స్థానికులు చెబుతున్నారన్నారు. పద్మా దేవేందర్ రెడ్డి ఏనాడు ఉద్యమకారులను పట్టించుకోలేదని, దీనిపై ఆమె ఆలోచించుకోవాలన్నారు. మెడికల్ కాలేజీకి, నర్సింగ్ కాలేజీకి, వాటి హాస్టల్స్ భవనాలకు నిధులు మంజూరైన నిర్మాణాలు లేవని..ఇదే అదనుగా సీఎం రేవంత్ రెడ్డి మెడికల్ సీట్లను తన జిల్లాకు తరలించుకుపోవడం విచారకరమన్నారు. కాళేశ్వరం నీళ్లు రాలే... హరీష్ రావు సమాధానం చెప్పాలి మెదక్ లో కాళేశ్వరం కింద లక్ష 50వేల ఎకరాలకు నీరు రావాలని, ఒక్క ఎకరానికి కూడా నీరు రాలేదని, నిజాం కాలంలో కట్టిన ఘన్ పూర్ ప్రాజెక్టు నీళ్లు మాత్రమే నేటికి దిక్కయ్యిందని కవిత తెలిపారు. ఇక్కడ గోదాంలు లేవని, నాలుగు మున్సిపాల్టీలకు నిధులిచ్చిన పనులు జరుగలేదని వీటన్నింటికి హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేసినా..ఇక్కడి అభివృద్ధి మౌలిక వసతులు ఏర్పాటు కాలేదన్నారు.

**కేసీఆర్ కళ్లకు గంతలు కట్టి..**

కేసీఆర్ కళ్లకు గంతలు కట్టి మెదక్ జిల్లాను నాశనం చేసిన హరీష్ రావు ఇందుకు జవాబు చెప్పాలన్నారు. మెదక్ జిల్లా సమస్యలు తెలిస్తే కేసీఆర్ ఊరుకునే వ్యక్తి కాదన్నారు. మెదక్ అంటే న్యూయార్కు అనుకున్నాగాని హరీష్ రావు వంటి నాయకుడున్న ఇన్ని సమస్యలు ఉండడం ఆశ్చర్యకరమన్నారు. జాగృతి జనం బాట సామాజిక తెలంగాణ సాధన దిశగా కొనసాగుతుందని కవిత తెలిపారు. హైదరాబాద్ తో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజల తలసరి ఆదాయం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రూప్ 1 ఉద్యోగాల్లో అన్యాయం చేస్తున్నారని, ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు భర్తీ చేయకుండా, ఉద్యోగాలంటే గ్రూప్స్ ఒక్కటే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మెదక్ పాడి రైతులకు అన్యాయం చేసిన హరీష్ రావు మెదక్ జిల్లా పాడి రైతులకు మద్దతుగా నిలవాల్సిన మెదక్ జిల్లా నాయకుడు హరీష్ రావు ప్రైవేటుగా పాల వ్యాపారం చేస్తూ బాగుపడ్డారే తప్పా..పాడి రైతులను పట్టించుకోలేదని కవిత విమర్శించారు. సీఎం పీఆర్వో అయోధ్యరెడ్డి గతంలో హరీష్ రావు, ఆయన సతీమణిలు టెండర్లు లేకుండా గురుకులాలకు పాల సరఫరా చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారని గుర్తు చేశారు. అయినా సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు హరీష్ రావు, ఆయన బీనామీలు చేసిన అక్రమాలపై చర్యలు తీసుకోవడం లేదని కవిత ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావుకు మధ్య ఉన్న బంధం, ఒప్పందం ఏమిటో.. ఎందుకు ఆయనను కాపాడుతున్నారో సీఎం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.

# ఈనెల 16 నుండి 24 వరకు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

**వలిగొండ, మహా :** ఉపాధి హామీ సామాజిక తనిఖీలు ఈనెల 16 నుండి 24 వరకు నిర్వహించబడతాయని వలిగొండ మండల ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తనిఖీలను సజావుగా నిర్వహించుటకుగాను రికార్డులను తనిఖీ బృందాలకు అప్పజెప్పడం జరిగిందన్నారు. ఉపాధి హామీ ఏపీవో పంచాయతీ కార్యదర్శులు తో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. మొదటి విడతగా ఈనెల 16 నుండి 24 వరకు సామాజిక తనిఖీ నిర్వహించే గ్రామాలు 16న అరూర్ దుప్పల్లి గోపరాజు పల్లి నాగారం సుంకిశాల లింగరాజుపల్లి నర్సాయిగూడెం పైల్వాన్ పురం రెడ్ల రేపాక నర్సాపురం లోతుకుంట రెండో విడత కార్యక్రమం తనిఖీ బృందం తెలియజేస్తారని ఎంపీడీవో జలంధర్ రెడ్డి తెలిపారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

**వలిగొండ, మహా :** వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన పబ్బు కిష్టయ్య గౌడ్ కుమారుడు జయచందరు గౌడ్ మానస వివాహానికి భువనగిరి మాజీ శాసనసభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కిరణ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రమేష్ మాజీ సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

TODAY CHANAKYA

# జూబ్లీహిల్స్ కవరేజీలో
# దుమ్మురేపాం

## షెడ్యూల్‌కు ముందే జూబ్లీహిల్స్ గల్లీలన్నీ చుట్టాం

### ఎఎన్ఎన్ నర్సయ్యతాత ముచ్చట్లతో ధూంధాం కవరేజ్

పబ్లిక్ పల్స్.. పక్కా విశ్లేషణలతో బైపోల్ లెక్కలు విప్పాం

ప్రచారహోరును..
పార్టీల జోరును కళ్ళకు కట్టాం

జనంలో కలిసిపోయాం.. జనం నాడి పట్టాం

ప్రీపోల్ సర్వేలో.. హస్త ప్రభంజనాన్ని పక్కాగా చెప్పాం

**ఎఎన్ఎన్ - టుడే చాణక్య సర్వేలో**
**51 శాతం అంచనా వేశాం**

వాస్తవ ఫలితం బరాబర్ గా చెప్పిన
ఒకే ఒక్క ఛానల్ ఎఎన్ఎన్




**హడావుడి కాదు మా నైజం..**
**ఏఎన్ఎన్ అంటేనే నిజం**

**తెలుగునాట తిరుగులేని ఛానల్**
**ఏఎన్ఎన్ తెలుగు..**

WEEKEND ANALYSIS
వీకెండ్ అనాలసిస్

# రేవంత్ తొలి టర్మ్..
# కేసీఆర్ తొలి టర్మ్ లాగే..

కాంగ్రెస్ శ్రేణుల్లో జూబ్లీహిల్స్ జోష్ నింపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాస్టర్ స్ట్రోక్, రాజకీయ వ్యూహాలతో ప్రతిపక్ష బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరయింది. రకరకాల గందరగోళాలు, ప్రచారాల నడుమ క్యాడర్ నమ్మకం కూడా అనుమానంలో పడుతున్న సందర్భంలో ప్రచారం ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారం రోజుల్లో రాజకీయ ముఖచిత్రం మార్చేసి కాంగ్రెస్ పార్టీకి 24వేల పైచిలుకు మెజారిటీ అందించారు. గత ఏడాదిన్నర కాలంగా కారుకూతలతో సోషల్ మీడియాలో యుద్ధం చేస్తున్న బీఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ప్రజలు కోలుకోలేని షాకిచ్చారు. ఇప్పటికీ బీఆర్ఎస్ నేతలు అనేకమంది భ్రమల్లో తేలుతున్నారు. తాము భ్రమపడ్డదే ప్రజలు భ్రమపడాలని, తమ ఆలోచనలే ప్రజల ఆలోచనలని సోషల్ మీడియాలో చెలరేగిపోతున్నారు. గ్రౌండ్ ను విడిచి.. సోషల్ గ్రౌండ్ లో చెలరేగిపోతున్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా తన మెదక్ పర్యటనలో ఇదేవిషయం చెప్పారు. ఇంకా బీఆర్ఎస్ పెద్దలు చాలా మంది తామే అధికారంలో ఉన్నామన్న భ్రమల ప్రపంచంలో ఉంటూ.. రేపో ఎల్లుండో అధికారపీఠం ఎక్కబోతున్నట్లు చెబుతున్నారు. దీనివల్లనే అసలు గ్రౌండ్ తో కనెక్టివిటీ దెబ్బతిన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా చాలా చేయాల్సి ఉన్నది. కానీ బీఆర్ఎస్ నేతల్లో పరివర్తన రానంతకాలం ఆ పార్టీ ఫలితాలు ఆశించడం అత్యాశేనని జూబ్లీహిల్స్ గ్రౌండ్ లో బీఆర్ఎస్ ఫైట్ చూశాక.. స్పష్టంగా చిత్రం కనబడుతున్నది.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సీఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ అనాలసిస్**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాణక్యమే కాంగ్రెస్ పార్టీకి వరుస విజయాలు అందించింది. రెండు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ప్రధానంగా హైదరాబాద్ సిటీలో కాంగ్రెస్ పార్టీ ఉదయిస్తున్న సూర్యుడుగా ఉండగా, బీఆర్ఎస్ పరిస్థితి దీనికి పూర్తి భిన్నంగా ఉంది. గతంలో కాంగ్రెస్ కు, వైఎస్సార్ కు అనుకూలంగా ఉన్న రెడ్డి, ఇతర సామాజికవర్గాల ఓటుబ్యాంకు క్రమంగా కాంగ్రెస్ వైపు వస్తుండగా.. బిఆర్ఎస్ వైపు వెళ్ళిన టీడీపీ సామాజికవర్గాల ఓటుబ్యాంకు కూడా కాంగ్రెస్ వైపు ఏకపక్ష టర్న్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఎంఐఎంను, వామపక్షాలను తమ వైపుకే ఉంచుకోవడం కాంగ్రెస్ సాధించిన విజయం. భిన్నరకాల పార్టీలను ఒకే లైన్ లో ఉంచి.. సమర్ధవంతంగా పాలించడం ఆషామాషీ కాదు. బీఆర్ఎస్ మిత్రులను దూరం చేసుకుంటుండగా, కాంగ్రెస్ కొత్త మిత్రులను కలుపుకుంటోంది. ఇదే కాంగ్రెస్ విజయం. ఇక కాంగ్రెస్ రెండేళ్ళపాలన గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజల ఆకాంక్షలను గౌరవించింది. నిందలు వేసినా, కుట్రలు చేసినా మౌనంగా భరిస్తూ.. వారి పాపానికే వదిలేసింది. నిందలు వేసిన వారు వాటికే బలయ్యారు. ఇక స్థానిక సమరానికి అధికార కాంగ్రెస్ పార్టీ సై అంటోంది. జూబ్లీహిల్స్ గెలుపు ఊపులోనే స్థానిక ఎన్నికలు పూర్తికానున్నాయి. స్థానిక ఎన్నికల్లో సహజంగా అధికార పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. రేవంత్ నాయకత్వాన్ని జూబ్లీహిల్స్ పటిష్టం చేసింది. బీఆర్ఎస్ నేతల ఆత్రుత, వ్యూహాలోపం స్పష్టంగా కనిపిస్తోంది. అదే కాంగ్రెస్ కు వరంగా మారింది. కొన్ని అంశాల్లో బీఆర్ఎస్



పటిష్టంగా ఉంది. కానీ వ్యూహమే గందరగోళంగా ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన విజన్ తో ముందుకు వెళ్తున్నారు. సీఎం కుటుంబంపై, అనుచరులపై, అధికారులపై రకరకాల బురదజల్లుతూ ఆనందం పొందేవారు.. ఇవన్నీ రాజకీయ విజయాలు ఎలా అందిస్తాయో వారికే తెలియాలి. ఇలాంటి రాజకీయం కేసీఆర్ కూడా చేయలేదు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోషల్ మీడియా యుద్ధాలపైనే తరచూ వ్యాఖ్యలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతల సోషల్ యుద్ధాలు.. ఆ పార్టీ పుట్టినే ముంచుతున్న విధానం స్పష్టంగా కనబడుతున్నది. కాంగ్రెస్ పార్టీ గెలవగానే అన్నీ సవ్యంగా ఉన్నట్లు కాదు. ఈ విషయం ముఖ్యమంత్రి కూడా చెప్పారు. కేసీఆర్ రెండు టర్మ్ లు తెలంగాణను పాలించారు. ఇపుడు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు. తాను రెండు టర్మ్ లు పాలిస్తానని, ఉంటానని సీఎం పలు సందర్భాల్లో చెప్పారు. సీఎంగా రేవంత్ పై విపక్షం ఎంత దాడిచేసినా.. ప్రజా తీర్పు వాటిని ఖండఖండాలుగా చేసింది. ప్రతిపక్షాల పద్ధతి మార్చుకోవాలని స్పష్టంగా చెప్పింది. కేసీఆర్ కు తొలి టర్మ్ లో నారాయణఖేడ్ ఉప ఎన్నిక, తర్వాత పాలేరు ఉప ఎన్నిక రాజకీయంగా మరింత పటిష్టం చేయడానికి దోహదపడ్డాయి. ఇపుడు సీఎం రేవంత్ కు కూడా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక, అంతకు మించి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దోహదపడ్డాయి. ఈ విజయాల ద్వారా పాలనపై, మంత్రివర్గ కూర్పు, శాఖలు, పథకాలు, సమర్ధనేతలకు బాధ్యతలకు సంబంధించి మరింత స్వేచ్ఛ, అవకాశం లభిస్తాయన్న చర్చ ఉంది. ఎమ్మెల్యేలకు కూడా రేవంత్ ను నమ్ముకున్నవారికి ఎంతకు తెగించైనా గెలిపిస్తాడన్న నమ్మకం మరింత పెరిగింది. జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ ఓడిపోవడం, బిజెపి డిపాజిట్ గల్లంతుకావడం రెండూ కాంగ్రెస్ కు లాభించే అంశాలు. ఖైరతాబాద్ బైపోల్ వచ్చినా, రాకున్నా గ్రేటర్ హైదరాబాద్ లో కాంగ్రెస్ ను బలోపేతం చేయడానికి ఈ బైపోల్ విజయం దోహదపడనుంది. గ్రామాల విజయంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సిటీలో పటిష్టమైంది. అచ్చం కేసీఆర్ తొలి టర్మ్ పాలనలో కలిసివచ్చినట్లే.. ప్రస్తుత సీఎం రేవంత్ కు కూడా కలిసొస్తున్నది. ఇక బీహార్ లో ఎన్డీఏ విజయం సాధించడం కాంగ్రెస్ కు ఆందోళన కలిగించే పరిణామం కాగా, ఏపీకి సంబంధించి చూస్తే చంద్రబాబును, కూటమి సర్కారును సంతోషపెట్టే విషయం. తెలుగురాష్ట్రాల్లో గమ్మత్తు రాజకీయాలు ఉన్నాయి. తెలంగాణలో రాజకీయసుస్థిరత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధతకు నిదర్శనం. రానున్నరోజుల్లో మరిన్ని రాజకీయ మార్పులు సంచలనాలకు ఆస్కారం కనబడుతోంది.

> **భిన్నరకాల పార్టీలను ఒకే లైన్ లో ఉంచి.. సమర్ధవంతంగా పాలించడం ఆషామాషీ కాదు. బీఆర్ఎస్ మిత్రులను దూరం చేసుకుంటుండగా, కాంగ్రెస్ కొత్త మిత్రులను కలుపుకుంటోంది. ఇదే కాంగ్రెస్ విజయం**

> **ఇప్పటికీ బీఆర్ఎస్ నేతలు అనేకమంది భ్రమల్లో తేలుతున్నారు. తాము భ్రమపడ్డదే ప్రజలు భ్రమపడాలని, తమ ఆలోచనలే ప్రజల ఆలోచనలని సోషల్ మీడియాలో చెలరేగిపోతున్నారు. గ్రౌండ్ ను విడిచి.. సోషల్ గ్రౌండ్ లో చెలరేగిపోతున్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా తన మెదక్ పర్యటనలో ఇదేవిషయం చెప్పారు. ఇంకా బీఆర్ఎస్ పెద్దలు చాలా మంది తామే అధికారంలో ఉన్నామన్న భ్రమల ప్రపంచంలో ఉంటూ.. రేపో ఎల్లుండో అధికారపీఠం ఎక్కబోతున్నట్లు చెబుతున్నారు. దీనివల్లనే అసలు గ్రౌండ్ తో కనెక్టివిటీ దెబ్బతిన్నది.**

> **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాణక్యమే కాంగ్రెస్ పార్టీకి వరుస విజయాలు అందించింది. రెండు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. ప్రధానంగా హైదరాబాద్ సిటీలో కాంగ్రెస్ పార్టీ ఉదయిస్తున్న సూర్యుడుగా ఉండగా, బీఆర్ఎస్ పరిస్థితి దీనికి పూర్తి భిన్నంగా ఉంది. గతంలో కాంగ్రెస్ కు, వైఎస్సార్ కు అనుకూలంగా ఉన్న రెడ్డి, ఇతర సామాజికవర్గాల ఓటుబ్యాంకు క్రమంగా కాంగ్రెస్ వైపు వస్తుండగా.. బిఆర్ఎస్ వైపు వెళ్ళిన టీడీపీ సామాజికవర్గాల ఓటుబ్యాంకు కూడా కాంగ్రెస్ వైపు ఏకపక్ష టర్న్ తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఎంఐఎంను, వామపక్షాలను తమ వైపుకే ఉంచుకోవడం కాంగ్రెస్ సాధించిన విజయం.**

> **కేసీఆర్ రెండు టర్మ్ లు తెలంగాణను పాలించారు. ఇపుడు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు. తాను రెండు టర్మ్ లు పాలిస్తానని, ఉంటానని సీఎం పలు సందర్భాల్లో చెప్పారు. సీఎంగా రేవంత్ పై విపక్షం ఎంత దాడిచేసినా.. ప్రజాతీర్పు వాటిని ఖండఖండాలుగా చేసింది. ప్రతిపక్షాల పద్ధతి మార్చుకోవాలని స్పష్టంగా చెప్పింది. కేసీఆర్ కు తొలి టర్మ్ లో నారాయణఖేడ్ ఉప ఎన్నిక, తర్వాత పాలేరు ఉప ఎన్నిక రాజకీయంగా మరింత పటిష్టం చేయడానికి దోహదపడ్డాయి. ఇపుడు సీఎం రేవంత్ కు కూడా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక, అంతకు మించి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దోహదపడ్డాయి.**

# ఐపీఎల్ 2026లో రిటైన్ చేసుకున్న ప్లేయర్లు..
# రిలీజ్ చేసిన ప్లేయర్స్ ఫుల్ లిస్ట్ ఇదే

**మహా :** అపుడే ఐపీఎల్ 2026 హడావుడి మొదలైపోయింది. టీమ్స్ తమకు కావాల్సిన ప్లేయర్లను రిటైన్ చేసుకుంటూ.. భారంగా మారిన ప్లేయర్లను వదిలించుకుంటున్నాయి. గత ఐపీఎల్ సందర్భంగా అత్యధిక ధర పలికిన ప్లేయర్లు కూడా పెద్దగా ఆడింది లేదు. అలాంటి ప్లేయర్లను రిలీజ్ చేసి.. వేరే ప్లేయర్లను తీసుకుని టీమ్ బలం పెంచుకుంటున్నాయి. అందులో భాగంగా ఇప్పటి వరకు వివిధ టీమ్స్ రిటైన్ చేసుకున్న ప్లేయర్లు, రిలీజ్ చేసిన ప్లేయర్స్ లిస్ట్ కింద ఇవ్వడం జరిగింది.

**గుజరాత్ టైటాన్స్:**

**రిటైన్ ప్లేయర్స్:** శుభ్‌మన్ గిల్ (సి), సాయి సుదర్శన్, కుమార్ కుషాగ్రా, అనుజ్ రావత్, జోస్ బట్లర్, నిశాంత్ సింధు, వాషింగ్టన్ సుందర్, అర్షద్ ఖాన్, షారుక్ ఖాన్, రాహుల్ తెవాటియా, కగిసో రబడ, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ, సుర్నూర్ సింగ్, రషీద్ ఖాన్, గురునూరు బిఆర్ ఖాన్ జయంత్ యాదవ్.

**రిలీజ్ :** మహిపాల్ లోమ్రోర్, కరీం జనత్, దాసున్ షనక, గెరాల్డ్ కోయెట్జీ, కుల్వంత్ ఖేజ్రోలియా.

**ట్రేడ్ అవుట్:** షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ ను ముంబై ఇండియన్స్‌కు ట్రేడ్ అవుట్ చేసింది.

**లక్నో సూపర్ జెయింట్స్:**

**రిటైన్ లిస్ట్:** రిషబ్ పంత్ (సి), నికోలస్ పూరన్, అబ్దుల్ సమద్, ఆయుష్ బదోని, ఐడెన్ మర్క్రామ్, మాథ్యూ బ్రీట్జ్కే, హిమ్మత్ సింగ్, మిచెల్ మార్ష్, షాబాజ్ అహ్మద్, అర్షిన్ కులకర్ణి, మయాంక్ యాదవ్, అవేష్ ఖాన్, మొహ్సిన్ ఖాన్, ఎమ్ సిద్ధవ్ సింగ్, డి ప్రిన్స్, సిద్ధార్థ్, డి.



**రిలీజ్:** రవి బిష్ణోయ్, డేవిడ్ మిల్లర్, ఆకాష్ దీప్, ఆర్యన్ జుయల్, యువరాజ్ చౌదరి, రాజ్వర్ధన్ హంగర్గేకర్.

**ట్రేడ్ ఇన్‌లు:** మొహమ్మద్ షమీ (సన్ రైజర్స్), అర్జున్ టెండూల్కర్ (ముంబై ఇండియన్స్)

**ట్రేడ్ అవుట్:** శార్దూల్ ఠాకూర్ (ముంబై ఇండియన్స్)

**ఢిల్లీ క్యాపిటల్స్ :**

**రిటైన్:** అక్సర్ పటేల్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, అభిషేక్ పోరెల్, ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ, అశుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, అజయ్ మండల్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారీ, మిచెల్ స్టార్క్, టి.నటరాజన్, ముఖేష్ కుమార్, దుష్మంత చమీర, కుల్దీప్ యాదవ్, నితీశ్ రానా.

**విడుదల :** మోహిత్ శర్మ, ఫాఫ్ డు ప్లెసిస్, సెడికుల్లా అటల్, జేక్ ఫ్రేజర్‌మెక్‌గుర్క్, మన్వంత్ కుమార్, దర్శన్ నల్కండే, డోనోవన్ ఫెరీరా

**కోల్ కతా నైట్ రైడర్స్ :**

**రిటైన్ :** అజింక్యా రహానే, అంగ్ క్రిష్ రఘువంశీ, అనుకూల్ రాయ్, హర్షిత్ రాణా, మనీష్ పాండే, రమణదీప్ సింగ్, రింకూ సింగ్, రోవ్‌మన్ పావెల్, సునీల్ నరైన్, ఉమ్రాన్ మాలిక్, వైభవ్ అరోరా, వరుణ్ చకరవర్తి

**విడుదల:** ఆండ్రీ రస్సెల్, వెంకటేష్ అయ్యర్, క్వింటన్ డి కాక్, మొయిన్ అలీ, అన్రిచ్ నార్ట్జె, మయాంక్ మార్కండే (ట్రేడ్ అవుట్)

**చెన్నై సూపర్ కింగ్స్ :**

**రిటైన్:** రుతురాజ్ గైక్వాడ్ (సి), ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రీవిస్, ఎంఎస్ ధోని, ఉర్విల్ పటేల్, శివమ్ దూబే, జామీ ఓవర్‌టన్, రామకృష్ణ ఘోష్, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్, గుర్జన్‌ప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, శ్రేయస్ చోపాల్,

**రిలీజ్ :** రాహుల్ త్రిపాఠి, వంశ్ బేడీ, ఆండ్రీ సిద్ధార్థ్, రచిన్ రవీంద్ర, డెవాన్ కాన్వే, దీపక్ హుడా, విజయ్ శంకర్, షేక్ రషీద్, కమలేష్ నాగర్‌కోటి, మతీషా పతిరానా

**ట్రేడ్ ఇన్:** సంజు సామ్సన్

**ట్రేడ్ అవుట్:** సామ్ కుర్రాన్, రవీంద్ర జడేజా

**రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ :**

**రిటెన్షన్ :** రజత్ పాటిదార్ (సి), విరాట్ కోహ్లి, దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, కృనాల్ పాండ్యా, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, జాకబ్ బెథెల్, జోష్ హేజిల్‌వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, నువాన్ తుషార, రసిఖ్ శర్మా సలామ్

**రిలీజ్ :** లియామ్ లివింగ్‌స్టోన్, స్వస్తిక్ చికారా, మయాంక్ అగర్వాల్, టిమ్ సీఫెర్ట్, మనోజ్ భాండాగే, లుంగి ఎన్‌గిడి, బ్లెస్సింగ్ ముజారబానీ, మోహిత్ రాథీ

**పంజాబ్ సూపర్ కింగ్స్ :**

**రిటైన్డ్:** శ్రేయాస్ అయ్యర్ (సి), నేహాల్ వధేరా, ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, శశాంక్ సింగ్, పైలా అవినాష్, హర్నూర్ పన్ను, ముషీర్ ఖాన్, విష్ణు వినోద్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా ఒమర్జాయ్, సూర్యంష్ షెడ్జ్, మిచెల్ ఓవెన్, యష్‌దీప్, విజయ్‌కుమార్, విజయ్‌కుమార్, విజయ్ కుమార్ బార్లెట్, లాకీ ఫెర్గూసన్, యుజ్వేంద్ర చాహల్, హర్‌ప్రీత్ బ్రార్

**రిలీజ్:** గ్లెన్ మాక్స్‌వెల్, జోష్ ఇంగ్లిస్, ఆరోన్ హార్డీ, కుల్దీప్ సేన్, ప్రవీణ్ దుబే.

**రాజస్థాన్ రాయల్స్ :**

**రిటైన్:** యశస్వి జైస్వాల్, షిమ్రోన్ హెట్మేయర్, వైభవ్ సూర్యవంశీ, లుహాన్ డ్రే ప్రిటోరియస్, శుభమ్ దూబే, డోనోవన్ ఫెరీరా (DC నుండి), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా (CSK నుండి), సామ్ కుర్రాన్, రియాన్ పరాగ్, జోఫ్రా ఆర్చర్, టుష్రే దేర్పాన్, సందీప్ దేర్పాన్ శర్మ, మఫాకా, యుధ్వీర్ సింగ్

**రిలీజ్:** కునాల్ రాథోడ్, నితీష్ రాణా (డీసీకి), సంజు శాంసన్ (చెన్నైకి), వనిందు హసరంగా, మహేశ్ తీక్షణ, ఫజల్‌హాక్ ఫరూఖీ, అశోక్ శర్మ, కుమార్ కార్తికేయ, ఆకాష్ మధ్వల్

**ముంబై ఇండియన్స్ :**

**రిటైన్:** ఏఎమ్ గజన్‌ఫర్, అశ్వనీ కుమార్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, మయాంక్ మార్కండే (ట్రేడ్ ఇన్), మిచెల్ సాంట్నర్, నమన్ ధీర్, రఘు శర్మ, రాజ్ అంగద్ బావా, రాబిన్ మింజ్, రోహిత్ శర్మ, ర్యాన్‌ఫార్ థేర్‌ఫోర్న్, (రెయన్ రికెల్టన్), (ట్రేడ్ ఇన్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, విల్ జాక్స్

**రిలీజ్:** బెవోన్ జాకబ్స్, కర్ణ్ శర్మ, కేఎల్, లిజాద్ విలియమ్స్, ముజీబ్ ఉర్ రెహమాన్, రాజు, రీస్ టోప్లీ, విఘ్నేష్ పుత్తూర్.

**సన్ రైజర్స్ హైదరాబాద్:**

**రిటైన్డ్ :** ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, బి స్మరన్, ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, కమిందు మెండిస్, హర్షల్ పటేల్, బ్రైడన్ కార్సే, పాట్ కమిన్స్, జయదేవ్ ఉనద్కత్, ఎషాన్ మలింగ, జీషన్ అన్స

**విడుదల:** అభినవ్ మనోహర్, అథర్వ టైడే, సచిన్ బేబీ, వియాన్ ముల్డర్, మహమ్మద్ షమీ, స్మర్జీత్ సింగ్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# పోలీస్ సిబ్బందికి శిక్షణ

**ఆదిలాబాద్ మహా :** దర్యాప్తు, పరిశోధన మరింత నాణ్యత ప్రమాణాలతో నిర్వహించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శనివారం పట్టణంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఐదు రోజులపాటు 21 పోలీస్ స్టేషన్ల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని నూతన పోలీసు సిబ్బందికి దర్యాప్తు, పరిశోధనలందు మరింత నాణ్యత ప్రమాణాలను పాటించడానికి ఐదు రోజులపాటు 21 పోలీస్ స్టేషన్ల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈరోజు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, బాధితులకు న్యాయం నేరస్థులకు శిక్షలు పడినప్పుడే లభిస్తుందని పోలీసుల పట్ల గౌరవం ప్రతిష్టలు పెంపొందించబడతాయని తెలిపారు. ఎఫ్ఐఆర్ మొదలు కస్టడీ, అరెస్టు, రిమాండ్ చివరికి జైలు వరకు పోలీసు రైటర్ల పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్క ఫైలును క్షుణ్ణంగా పరిశీలించి న్యాయస్థానం ముందు దాఖలు చేయాలని



తెలిపారు. నెల రోజులకు ఒకసారి నిర్వహించే ఇన్వెస్టిగేషన్ ఆడిట్ లో పాల్గొని సిబ్బంది తమ పొరపాట్లను సరిదిద్దుకోవాలని సూచించారు. ముఖ్యంగా సాక్షులను ఎంపికలో సక్రమంగా వ్యవహరించాలని తెలిపారు. న్యాయస్థానం నందు వచ్చే సమన్లు మరియు వారెంట్స్ నందు ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. కోర్టు నందు పొందుపరిచే ప్రతి ఒక్క కేసు బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్థులకు శిక్షలు పడే విధంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లను నిర్వహించే పార్ట్ 1 పార్ట్ 2 రిమాండ్ చాట్ షీట్ లాంటి వాటిపై ఐదు రోజులపాటు సిబ్బందికి పూర్తి శిక్షణ అందించడంలో సఫలమైనట్లు, ఈ శిక్షణను వినియోగించుకొని సిబ్బంది ఉత్తమైన ప్రతిభ కనబరచాలని సూచించారు. సంఘటన స్థలంలో లభించిన వస్తువులను సక్రమంగా స్వాధీన పరచుకుని వాటిని భద్రపరచాలని సూచించారు. సిబ్బందికి ప్రత్యక్షంగా సంఘటనా స్థలాలను ఏర్పాటు చేసి నేర స్థలాలను చిత్రీకరించి వాటి ద్వారా ప్రత్యక్షంగా శిక్షణను అందించడం ద్వారా పూర్తి అవగాహన లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా నూతన సిబ్బందికి హత్య, ఆత్మహత్య, రోడ్డు ప్రమాదాలు, అనుమానాస్పదంగా మరణం, నీటిలో మునిగి చనిపోయినప్పుడు, ఎలక్ట్రిక్ షాక్ వల్ల చనిపోయినప్పుడు, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నప్పుడు తీసుకోవలసిన చర్యలు, సంఘటనా స్థలం యొక్క దర్యాప్తు, విచారణ, పరిశోధన రాయవలసిన అంశాలు పూర్తిగా క్షుణ్ణంగా శిక్షణను అందించడం జరిగిందని తెలిపారు. ఐదు రోజుల పాటు శిక్షణ లో వుమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి ప్రేమ్ కుమార్, డిసిఆర్బి ఎస్ఐలు నరేష్ , హకీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు లబ్ధి పొందే విధంగా పంట సాగు చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** రైతులు లబ్ధి పొందే విధంగా పంట సాగు చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శనివారం మంచిర్యాల జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ తో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో యాసంగి 2025 26 సీజన్ సిద్ధత, వ్యవసాయ కార్యకలాపాలు, పంట సాగు, కొనుగోలు వ్యవస్థలపై ప్రాథమిక చర్యలు, మార్గదర్శకాలు అంశాలపై సమీక్ష, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే యాసంగి కాలంలో లబ్ధి పొందే విధంగా రైతులు పంట సాగు చేసుకోవాలని అన్నారు. ఆ దిశగా అధికారులు రైతులకు అవసరమైన మెలకువలు, సలహాలు అందించాలని తెలిపారు. జిల్లాలో వచ్చే యాసంగి సీజన్‌లో సుమారు 1 లక్ష 43 వేల ఎకరాలలో పంటలు సాగు జరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అధికారులు తమ పరిధిలో అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. మండలాల వారీగా ఎరువులు, యూరియా నిల్వలను సమీక్షించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా



సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని వివరించారు. పంట ఉత్పత్తి విధానాలు, ఆధునిక సాంకేతిక పద్ధతులు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, రాయితీలు, సేవల గురించి గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. 2-5 ఎకరాల పంట సాగు చేసే రైతులకు టి.ఆర్.లను మండల వ్యవసాయ అధికారులు సకాలంలో జారీ చేయాలని ఆయన ఆదేశించారు. 5 ఎకరాలకు పై బడిన రైతుల విషయమై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, ధృవీకరించిన నివేదికలను జిల్లా వ్యవసాయ కార్యాలయానికి అందించాలని తెలిపారు. ఇటీవల జిల్లాలో చోటు చేసుకున్న సహజ కారణాల వల్ల నష్టపోయిన పంటలపై వ్యవసాయ విస్తరణ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పంట నష్టం నివేదికలను స్పష్టంగా రూపొందించి సమర్పించాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం, పత్తి, మొక్కజొన్న పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని చెప్పారు. ఈ క్రమంలో నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం ధ్రువీకరణ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే జరిగేలా చూడాలని సూచించారు. పత్తి సగటు కొనుగోలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేసి రోజువారీగా సమర్పించాలని తెలిపారు. యాసంగి 202526 సీజన్‌లో పంట సాగు నుండి కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు సకాలంలో సేవలు అందించాలని, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పంట సాగులో డ్రోన్ వినియోగంపై క్రాప్ క్రాఫ్ట్స్ ఇన్నోవేషన్స్ కంపెనీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వ్యవసాయ సాగులో నూతన సాంకేతిక డ్రోన్ల వినియోగం ద్వారా విప్లవాత్మక మార్పుల తో అధిక పంట దిగుబడి పొందవచ్చని, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ దీప శోభాయాత్ర

**బోథ్ మహా :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని స్థానిక శివ భక్త మార్కండేయ ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని అఖండ దీపం వెలిగించారు. ఈ అఖండ దీపం వెలిగించి నేటికి 41 రోజులు పూర్తి కావడంతో అఖండ దీపాన్ని మంగళ హారతుల తో బోథ్ పురవీధుల గుండా పల్లకి శోభాయాత్ర నిర్వహించారు. గొప్ప సంకల్పం తో ఈ అఖండ దీపం వెలిగించినట్టు తెలిపారు. శనివారం ఏకాదశి పురస్కరించుకొని సన్నాయి మేళాలు మహిళల మంగళహారతులతో ఒక పండుగ లాగా జరుపుకున్నారు. శోభాయాత్ర అనంతరం మహా అన్నప్రసాద వితరణ



నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శివ భక్త మార్కండేయ ఆలయ కమిటి సభ్యులు,నిత్య భజన బృంద సభ్యులు,భక్తులు పాల్గొన్నారు

# క్రీడలతో స్నేహభావం

**రెబ్బెన మహా:** క్రీడా పోటీల ద్వారా ఇతర ఆటగాళ్లు ,వ్యక్తుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని బెల్లంపల్లి ఏరియా పర్చేస్ అధికారి డి. రవికుమార్ అన్నారు.డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా శనివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటిలోని భీమన్న మైదానం లో హాకీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఉద్యోగ క్రీడాకారులు సమిష్టిగా పోటీల్లో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని అన్నారు. గతంలో పతకాలు సాధించిన సీనియర్ క్రీడాకారులను ఆయన అభినందించారు.



ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు కిరణ్, డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ గౌరవ కార్యదర్శి డి ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ బస్ జాతను ప్రారంభించిన కూనంనేని

**కొమురం భీం ఆసిఫాబాద్, మహా :** సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు పిలుపునిచ్చారు. శనివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని జోడేఘాట్ లో బస్ జాత ను ప్రారంభించారు. సీపీఐ100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో నిర్వహించే సభకు భారీ సంఖ్యలో తరలి రావాలని కోరారు. దేశం లోని నలుమూలల నుండి తరలివచ్చే 5 వేల మందితో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. దేశంలో సీపీఐ అనుబంధ పార్టీలన్ని ఏకం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే సిపిఐ పోరటంతోనే జరుగుతుందని అన్నారు.అంతకు ముందు జోడేఘాట్ లోని కొమురం భీం విగ్రహానికి ,సమాధి వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు.మ్యూజియంను సందర్శించి కొమురం భీం యుద్ధంలో వాడిన ఆయుధాలు,అదివాసీలు నిత్యం ఉపయోగించే పనిముట్లు, వంట పాత్రలు, ఆచారాలు,జీవన శైలి తదితర వివరాలను ఆగిడి తెలుసుకున్నారు.

# సి.ఎం.పి.ఎఫ్ పెన్షనర్ల కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్

**సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి జిఎం రాధాకృష్ణ వెల్లడి**

**మందమర్రి, మహా :** సి.ఎం.పి.ఎఫ్ పెన్షనర్ల కొరకు ఈనెల 17 నుంచి 18 వరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ తెలిపారు. జీవన్ ప్రమాన్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (డి.సి.ఎల్) గురించి మందమర్రి ఏరియా సింగరేణి సి.ఈ.ఆర్. క్లబ్ లో నవంబర్ 17 నుండి 18 వరకు సీఎంపిఎఫ్ఓ గోదావరిఖని అధికారులచే జీవన్ ప్రమాన్ పునరుద్ధరన పై క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ క్యాంపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని



వివరించారు. ఈ కార్యక్రమంలో జీవన్ ప్రమాన్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ (ఆన్ లైన్) లో ఎలా పునరుద్ధరణ చేయాలో చెప్పడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సింగరేణిలో విధులు నిర్వహించి, పదవి విరమణ పొందిన మాజీ సింగరేణి ఉద్యోగులు వారి ఓటిపి కాపీ, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్, పాన్ కార్డ్, ఆధార్ తో లింక్ ఉన్న మొబైల్ నెంబర్ తీసుకుని ఈ క్యాంప్ లో పాల్గొని ఆయన స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని పెన్షన్ అర్హత కలిగిన మాజీ ఉద్యోగులు అందరు సద్వినియోగం చేసుకోవాలని జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు.



## కేంద్రానికి పత్తి రైతుల నిరసన సెగ

**కొమురం భీం ఆసిఫాబాద్ , మహా :** పత్తి కొనుగోలులో సీసీఐ తీరుకు నిరసనగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతుల ధర్నా కు దిగారు. కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులపై విధిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు రైతులు.కలెక్టరేట్ కార్యాలయం గేటు ను నెట్టేసి కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన రైతులు పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు రైతులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. కార్యాలయం ఎదుట బైఠాయించి రైతులు నిరసన తెలిపారు.ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి,బిఆర్ఎస్ నాయకులుఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి శ్యాం నాయక్ ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

# రెండవ రోజు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**భువనగిరి, మహా:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని టిఎన్జీవో రాష్ట్ర నాయకులు మందడి ఉపేందర్ రెడ్డి , భువనగిరి తహసీల్దార్ అంజి రెడ్డి ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ లు పుస్తాక ప్రదర్శన ప్రారంభించారు .. ఈ సమావేశంలో హైదరాబాద్ వాస్తవ్యులు పింగళి వెంకటకృష్ణ రావు రచించిన సుమారు 100 పుస్తకములు అతని కుమారుడు పింగళి పవన్ కుమార్



జిల్లా కేంద్ర గ్రంథాలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సన్మానించారు ..

# నిర్మల్‌లో ఘనంగా బిర్సా ముండా జయంతి

**నిర్మల్ మహా :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్ లో శనివారం బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పాల్గొని, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆదివాసుల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బిర్సా ముండా అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బిర్సా ముండా ఆశయ సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఆదివాసుల హక్కుల నిరంతరం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బిర్సా ముండా వంటి మహనీయుల జయంతి వేడుకలు అధి



కారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు.ఈ జయంతి వేడుకలలో సిపిఓ జీవరత్నం, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్, గిరిజన సంక్షేమ కార్యాలయ అధికారులు శివాజీ, పలువురు కుల సంఘాల నాయకులు , ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో నిమోనియా నివారణకు చర్యలు


**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా పరిధిలో నిమోనియా వ్యాధి నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా అనిత, ఉప వైద్యాధికారి సుధాకర్ నాయక్, ఆర్. ఎస్. పద్మ, మాస్ మీడియా అధికారి ఒక వెంకటేశ్వర్లు లతో కలిసి నిమోనియా సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్, ఉప కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది ద్వారా నిమోనియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. 5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యులకు వివరించాలని తెలిపారు. నిమోనియా వ్యాధి బ్యాక్టీరియా, వైరస్ ల కారణంగా ఊపిరితిత్తులకు వచ్చే ఇన్ఫెక్షన్ అని, చలికాలంలో పిల్లలు జలుబు, దగ్గు, జ్వరంతో బాధ పడుతుంటే వెంటనే సమీప వైద్యులను సంప్రదించి, టీకాలు ఇప్పించి, తగు చికిత్స పొందాలని ఆయన తెలిపారు. నిమోనియా నివారణపై అవగాహన కార్యక్రమాలను 3 నెలల పాటు జిల్లాలో విస్తృతంగా కొనసాగించాలని వివరించారు. స్వచ్ఛంద సంస్థలు, అంగన్వాడీ కార్యకర్తలు తమ పరిధిలో ప్రతి ఇంటి పెద్దలకు అవగాహన కల్పించాలని వెల్లడించారు. వ్యాధి నివారణ పై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు.

# మంచి ఉత్తీర్ణత సాధించేల చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**ఆలేరు, మహా:** విద్యార్థిని, విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం మోటకొండూరు మండలం ముత్తిరెడ్డి గూడెంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కింద విద్యార్థులకి ఈరోజు ఇచ్చే భోజనం, మెనూను పరిశీలించారు. విద్యార్థులకి ఇచ్చే ఆహారంలో సరిపడా పప్పు , కూరగాయలు ఎక్కువగా లేవని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాల్సిన ఆహారాన్ని ఇవ్వాలని ఆదేశించారు .పాఠశాలలో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు.జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో బాలుర, బాలికల టీమ్ లు 1,2 పతకాలు సాధించినందుకు విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్.క్రీడల్లో లాగా చదువులో కూడా సత్తా చాటాలని సూచించారు. విద్యార్థుల క్లాస్ రూమ్ ను పరిశీలించి ఎంత మంది విద్యార్థులు వచ్చారు ఎంత మంది రాలేదు అని అడిగి తెలుసుకొని పాఠశాలకు రాని విద్యార్థుల ఇండ్లకు ఫోన్ చేసి పిలిపించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. 3



నుండి 5 మంది విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకొని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల రాకపోతే ఎలా వెంటనే వారిని పిలిచి ప్రత్యేక శ్రద్ధ వహించి రోజు పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. పదవ తరగతి చెప్పే టీచర్స్ కి వార్షిక పరీక్షల వరకు అత్యవసరమైతే తప్ప సెలవులు ఇవ్వొద్దని హెడ్మాస్టర్ కి ఆదేశించారు. పాఠశాలలో కీర్తి కుమార్ అనే విద్యార్థి సార్ మాకు ఇందిరమ్మ ఇల్లు రాలేదు అని కలెక్టర్ ని ధైర్యంగా అడగగావెంటనే సంబంధిత ఎంపీడీఓ తో మాట్లాడి విచారించగా వాళ్లకు స్థలం లేదు L2 లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తెలుసుకొని జిల్లా కలెక్టర్ విద్యార్థికి వివరించారు. విద్యార్థి ధైర్యాన్ని మెచ్చుకొని విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్.



## జనావాసాల్లో వైన్ షాపులు వద్దు

**బోథ్ మహా :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో నూతన వైన్స్ షాప్ లు జనావాసాల్లో ఏర్పాటు చేయడం పట్ల స్థానిక మహిళలు నిరసన వ్యక్తం చేసారు. జిల్లా కలెక్టర్ కి ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేసి ఇండ్ల పక్కన వైన్స్ షాప్ ఏర్పాటు చేయొద్దని విన్నవించుకున్నారు అలాగే దీనికి సంబంధించి ఎక్సైజ్ అధికారిని స్థానికులు అడగగా అక్కడ గుడి లేదు, బడి లేదు మా రూల్ ప్రకారం మేము అనుమతులు ఇస్తున్నామన్న మాటల పట్ల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రభుత్వ అధికారి ధర్నాలు చేసుకోండి అంటూ మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు.శనివారం మహిళలు, ప్రజలు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఎక్సైజ్ అధికారి ఇష్ట రీతినా మాట్లాడటం గురించి కూడా వివరించారు.

## నేటి రన్ పర్ సోషల్ జస్టిస్

**మార్నింగ్ వాక్ కు తరలి రావాలి**

మందమర్రి బీసీ జేఏసీ నేతలు పిలుపు

**మందమర్రి, మహా :** నేటి రన్ పర్ సోషల్ జస్టిస్ మార్నింగ్ వాక్ కు మందమర్రి బీసీ మండల వాసులు అధిక సంఖ్యలో తరలి రావాలని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్, ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మందమర్రిలో రన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, అందుకొరకు భారత రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు సింగరేణి పాఠశాల ముందర అంబేద్కర్ స్థూపం నుండి రన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అన్ని బీసీ సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## పత్తి కొనుగోళ్లు బంద్

**ఆదిలాబాద్ మహా :** తేదీ 17 నవంబర్ సోమవారం నుండి పత్తి కొనుగోళ్లు నిలిపి వేస్తున్నట్టు ఆదిలాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి గజానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ తీర్మానానుసారం సీసీఐ జిన్నింగ్ మిల్లు ల విషయం లో విధించిన ఎల్ 1,ఎల్ 2,ఎల్ 3 నిబంధనలను సడలించే వరకు సోమవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా సీసీఐ, ప్రైవేటు కొనుగోళ్లు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్టుగా రాష్ట్ర జిన్నింగ్ మిల్ అసోసియేషన్ పిలుపుతో ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ కొనుగోళ్ళు జరపమని లేఖ ద్వారా తెలిపినట్టు వివరించారు. కావున జిల్లా లోని పత్తి రైతులందరు ఈ విషయాన్ని గమనించి ఆదిలాబాద్ మార్కెట్ యార్డు కు గానీ లేదా జిల్లాలోని పత్తి నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుకు గానీ తమ పత్తిని తీసుకు రావద్దని తెలిపారు. సీసీఐకి పత్తి అమ్ముకునే రైతులు, తమ స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకు రావద్దని కోరారు. సమస్య పరిష్కారమై కొనుగోళ్ల విషయం లో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు రైతులెవరూ పత్తి తీసుకురావద్దని కోరారు.



## పేదోళ్ల సొంత ఇంటి కళ నెరవేర్చాం

**బీర్ల అయిలయ్య ప్రభుత్వ విప్**

**యాదగిరిగుట్ట, మహా:** కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదోళ్ల సొంత ఇంటి కళ నెరవేర్చేమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శనివారం ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 113 ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, 216 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు... ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చైతన్య రెడ్డి మహేందర్ రెడ్డి,యాదగిరిగుట్ట, ఆలేరు తాజా మాజీ ఎంపిపిలు చీర శ్రీశైలం, గందమల్ల అశోక్ ,అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,కాంగ్రెస్ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.



## యూనిట్ మార్చ్ పాదయాత్ర

**భువనగిరి, మహా:** స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని, కేంద్ర మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి పురస్కరించుకొని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి భువనగిరి ఫోర్ట్ వరకు యూనిట్ మార్చ్ పాదయాత్ర నిర్వహించారు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనిటీ మార్చ్ పాదయాత్ర పాదయాత్రలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, యువజన క్రీడల శాఖ జిల్లా అధికారి ధనంజనేయులు,భువనగిరి తహసీల్దార్ అంజి రెడ్డి ,మై భారత్ నల్గొండ ఇన్ చార్జ్ రాజేష్,యాదాద్రి భువనగిరి వాలెంటర్ అంబేద్కర్,PED,PET లు విద్యార్థులు, యువత అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



## బోథ్ లో మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

**బోథ్ మహా:** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు బోథ్ లో ఘనంగా జరిగాయి. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ రైతులకు ఇబ్బంది లేకుండా కష్టకాలంలో పంటలన్నింటినీ మద్దతు కొనుగోలు చేసి, వివిధ రకాల సబ్సిడీలు ఇస్తూ, రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ రైతాంగానికి న్యాయం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, జుంగాల భోజన్న,అనిల్ అప్ప, యూసుఫ్, సన్నీరెడ్డి, దాసు, సహకార సంఘ డైరెక్టర్ లోలపు పోశెట్టి, ఆత్మా డైరెక్టర్ రహీముద్దీన్, పలువురు రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# కనీస వేతనాలు చెల్లించాలి- సీఐటీయూ

**ఆదిలాబాద్ మహా :** ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు ప్రభుత్వాలు కనీస వేతనంగా 26వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేసారు.శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరయ్యారు.కనీస వేతనాలు చెల్లించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని ఇచ్చే అరకొర వేతనాలను కూడా క్రమంగా చెల్లించకుండా ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. టెండర్ల కాల పరిమితి ముగిసిందని,వెంటనే నూతన టెండర్లను పిలవాలని కోరారు. ఈ టెండర్లలో కార్మికులందరికీ కనీస వేతనం కింద 26 వేల రూపాయలు చెల్లించాలని, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత పెన్షన్ , ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న ఒక నెల వేతనాన్ని కార్మికుల 4 నెలల PF ESI ని ఖాతాల్లో వెంటనే జమచేయాలని డిమాండ్ చేసారు. హక్కుల సాధన కోసం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తామని కార్మిక లోకం పోరాటాలకు సన్నద్ధం కావాలని కోరారు.డిమాండ్ల సాధన కోసం జరిగే పోరాటాల్లో కార్మికులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పండుగ పొచ్చన్న, రిమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ దశాంత్ ,సూపర్ స్పెషాలిటీ అధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి దేవేందర్, కోశాధికారి రాకేష్, ఉపాధ్యక్షులు అమీర్ అలీ రాందాస్ గంగమ్మ గజు రాకేష్ సహాయ కార్యదర్శులు రాజు భాగ్యలక్ష్మి నాయకులు వినేష్ ఆరీఫ్ పాషా సారంగ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# వయోవృద్ధులను గౌరవించడం మన సంస్కృతి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ మహా;** వయోవృద్ధులను గౌరవిద్దాం వారి అనుభవాలని స్వీకరిద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వరకు వయోవృద్ధుల వాకతాన్ (ర్యాలీ) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఈనెల 12 నుండి 19వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుండి భారత దేశ చరిత్ర లో వయోవృద్ధులను గౌరవించుకోవడం మన సంస్కృతి అని వారి పట్ల ప్రతి ఒక్కరూ మర్యాదగా ప్రేమగా బాధ్యతతో ఉండేవారని అన్నారు. కాగా ప్రస్తుత సమాజంలో కూడా అలాగే వయోవృద్ధులను గౌరవించి వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. సమాజంలో వయోవృద్ధుల ప్రాముఖ్యత చాలా గొప్పదని, వారు దిశా నిర్దేశకులని అలాగే ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మన కుటుంబంలో ఉన్న వయోవృద్ధులను అనగా గ్రాండ్ పేరెంట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారితో మర్యాదగా ఉండాలని, వారి అనుభవం పిల్లలకు చాలా స్ఫూర్తినిస్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలో వయోవృద్ధులను పిల్లలు కొడుకులు కోడళ్ళు సరిగ్గా చూసుకోవట్లేదని, వారిని ఇబ్బందులకు గురి చేస్తూ కొట్టడం తిట్టడం ఆస్తులు లాక్కోవడం వృద్ధ వయసులో వారిని వృద్ధాశ్రమాలకు పంపడం చాలా బాధాకరమని ఇంకా ఇలాంటి సమస్యలు మా దృష్టికి చాలా వస్తున్నాయని వారి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టామని, తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం ప్రకారం బాధ్యుల పై తగిన చర్యలు తీసుకుంటూ వారికి భరోసా కల్పిస్తున్నామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి.రాజమణి మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూన్నామని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కొడుకులు కోడళ్ళు, కూతుళ్లకి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి బాధ్యతల్ని గుర్తింప చేస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లా మొత్తంగా వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం టోల్ ఫ్రీ నెంబర్ 14567 గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివ రావు, డీఈవో రంగయ్య నాయుడు, సి డి పి ఓ లు విద్య మధురిమ, దెబోరా సూపర్వైజర్లు, డిసిపిఓ ఉమా , సఖి అడ్మిన్ శ్రీలత జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది , జిల్లా వయోవృద్ధుల కమిటీ మెంబర్స్ మల్లారెడ్డి, రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపల్ వీర ఉపేందర్, టీచర్స్, సిబ్బంది మరియు దాదాపు 150 మంది విద్యార్థులు, జిల్లాలోని పలు ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు, వయోవృద్ధుల అసోసియేషన్ మెంబర్స్, వయోవృద్ధులు మొత్తం 250 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**మైనారిటీ కమిషన్ ఛైర్మన్ కు స్వాగతం పలికిన కలెక్టర్, డీసీపీ**



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ తారిఖ్ అన్సారిని శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్ కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో మైనారిటీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల పురోగతి, ప్రయ జనాలు, అలాగే భవిష్యత్ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. మైనారిటీ విద్య, ఉపాధి సద పాయాలు, నిధుల విడుదల, పారదర్శక అమలు వంటి అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. జిల్లాలో అమలవు తున్న పోస్ట్ మెట్రిక్ స్కోలర్షిప్స్ , సిఎం ఓవర్ సిస్ పథకాల తీరు, మైనారిటీ రెసిడెన్షియల్ ఇన్స్ ట్యూట్ లలో అమలు అవుతున్న కామన్ మెనూ డైట్ , ఇతర వసతులు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్ల లబ్ధిదారుల ఎంపిక, గ్రాండ్ ఎయిడ్ కింద అభివృద్ధి పనులను జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయడం కోసం కృషి చేస్తున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో తెలంగాణా మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, జిల్లా రెవిన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మైనారిటీ నేత

**వరంగల్ మహా;** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ అజారోద్దీన్ ను వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు మహమ్మద్ అయూబ్ హైదరాబాదు లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని మైనార్టీ సమస్యల పై దృష్టి సారించి వారి అభ్యున్నతికై పాటుపడాలని అదేవిధంగా మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్స్ , కళాశాల లో చదివే విద్యార్తుల అవసరాలు, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి తగిన మైనార్టీ స్టడీ సర్కిల్ లను ఏర్పాటు చేయాలని మంత్రికి విన్నవించడం జరిగింది.

## నార్సింగి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను

# ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్




**గండిపేట,మహా:** గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నార్సింగి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల కోసం నార్సింగి మున్సిపాలిటీ పదిలక్షల రూపాయల నిధులతో పింక్ టాయిలెట్స్ నిర్మాణం మరియు వంశీరాం వినీల్ వెంచర్స్ వారి ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల వ్యయంతో 60 వేల లీటర్ల సామర్థ్యం గల సంపు నిర్మాణానికి నిధులు అందించగా, సాకే టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్,ఎస్సార్ ఇన్నోవేషన్ మరియు కేజీ రెడ్డి కాలేజ్ భాగస్వామ్యంలో పాఠశాలలో ఇన్సినెరేటర్ ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అవసరమయ్యే నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా వారు అభ్యసించడానికి కావలసిన అన్ని సదుపాయాలను అందించడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామన్నారు. అంతేకాకుండా పలు ప్రైవేట్ రంగ సంస్థలు కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్ని సౌకర్యాలను అందించడానికి ముందుకు వస్తున్నందుకు చాలా అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో పోటీపడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ కోట వేణు గౌడ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డిఈఈ నరేష్ కుమార్, ఏ ఈ శ్రీనివాస్, మాజీ వైస్ ఛైర్మన్ జి.వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ ఉషారాణి మరియు మున్సిపల్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పనామస్మరణతో మారుమోగిన మహా పడిపూజ

**కనకమామిడిలో 25వ అయ్యప్ప పూజ..**

**మొయినాబాద్ మహా:** స్వామి శరణం అయ్యప్ప శరణం స్వామియే శరణం అయ్యప్ప అంటూ కనకమామిడి అయ్యప్ప గుట్టపై అయ్యప్ప నామస్మరణం మారుమోగింది కనకమామిడి గ్రామానికి చెందిన కుంటి సంపూర్ణ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 25వ మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. శనివారము మండల పరిధిలోని కనకమామిడి గుట్టపై అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజను గురుస్వామి రామచందర్ పూజ విధానమును నిర్వహించగా ఈ పూజ కార్యక్రమాన్ని సంపూర్ణ వెంకటరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణం భజన కీర్తనలతో అందర్నీ ఆకట్టుకుంది. జాతీయ రహదారి హైదరాబాద్ బీజాపూర్ ఆనుకొని ఉన్న ఈ అయ్యప్ప దేవాలయం దేవాలయంలో ఈ అయ్యప్ప పూజను ఘనంగా నిర్వహించారు. దీంతో అయ్యప్ప నామస్వాగతం మారములగింది. ఈ సందర్భంగా గురుస్వామి పూజా విధానాన్ని గణపతి పూజతో ప్రారంభించి. కుమారస్వామి పూజ నిర్వహించి అయ్యప్ప స్వామికి పూలు పండ్లు నైవేద్యం నూతన వస్త్రాలు సమర్పించి మహా మంగళహారతి సమర్పించారు. అనంతరం 18 మెట్లపై ఏర్పాటుచేసిన కర్పూర హారతిని కుంటి సంపూర్ణ వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు వెలిగించారు. దీంతో అయ్యప్ప ఆలయ ప్రాంగణం నామస్మరణతో మారుమయింది. వివిధ ప్రాంతాల నుంచి పైలాజిమంది భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం తో పాటు అన్నప్రసాదం పాల్గొన్నారు. రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి ఆయా పార్టీల నాయకులు వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు ఆయా ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# ఏవీవీలో ఘనంగా భాగవత పద్య పఠన పోటీలు

**చిన్నప్పటి నుండే పిల్లలు భక్తిశ్రద్ధలు అలవర్చుకోవాలి**



**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని ఏవీవీ జూనియర్ కళాశాలలో పాఠశాల స్థాయి విద్యార్థులకు పోతన భాగవత పద్య పటన పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభా అధ్యక్షత వహించిన ఆచార్య ఎస్ఎస్ వి ఎన్ శర్మ మాట్లాడుతూ గురువులను పెద్దలను గౌరవిస్తూ తాను బాల్యంలో సుమారు 50 పోతన పద్యాలు నోటికి నేర్చుకొని అప్ప చెప్పే వారమని ప్రతి వ్యక్తికి చిన్నప్పటి నుండే భక్తి భావం కలిగి, జ్ఞానాన్ని పెంపొందించుకో గలిగితే భవిష్యత్తు చాలా బాగుంటుందని అందుకు పోతన భాగవతం ఎంతో తోడ్పడు తుందన్నారు. అనంతరం కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ గత 80 సంవత్సరాల నుండి కళాశాల ప్రాంగణంలో ఆచార్య చందా కాంతయ్య శ్రేష్టి ఆలోచనలకు అనుగుణంగా ఈ పద్య పఠన పోటీలు నిర్వహించి ఎంతోమంది విద్యార్థులలో భక్తి భావాన్ని పెంపొందిస్తూ విద్యార్థులు మంచి మార్గంలో నడుచుకునే విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. తదనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మనం గౌరవంగా బ్రతకాలంటే భాగవతం చదవాలని సూచించారు. భాగవత పద్యాలు నేర్చుకొని అందులో భావాన్ని గ్రహించి మీరంతా మంచి విద్యలు నేర్చుకోవాలన్నారు. వీరితోపాటు కార్యక్రమ నిర్వాహకులు గందె శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం దక్షయజ్ఞం నుండి మీకు పద్యములు ఇచ్చామని వాటిని బాగా చదివి మీరు భగవంతుని కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరంలోని 34 పాఠశాలల నుండి 1600 మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొడిమాల శ్రీనివాసరావు, పాలకవర్గ శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, ఏవీ వీ విద్యాసంస్థల అధ్యాపక అధ్యాపకేతర బృందం న్యాయ నిర్ణేత లు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్ మహా;** గ్రేటర్ వరంగల్ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. శనివారం నగర పరిధి లోని ఉనికిచర్ల మడికొండ తరాలపల్లి సిద్ధార్థ నగర్ ప్రాంతాల్లో పూర్తి ఐన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నగర పరిధి లోని 46 వ డివిజన్ ఉనికిచర్ల ప్రాంతం లో నూతనం గా నిర్మించిన సిసి రోడ్ తో పాటు స్మశాన వాటిక లో ర్పాటు చేసిన బర్నింగ్ ప్లాట్ ఫాం,నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన బోర్ ప్రహరీ గోడ తదితర అభివృద్ధి పనులను 64 వ డివిజన్ మడికొండ ప్రాంతం లో గ్రావెల్ రోడ్డు పనులను తరాలపల్లి లో సి సి రోడ్డు సిద్ధార్థ నగర్ లో కమ్యూనిటీ హాల్ తో పాటు 15 వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మాణం కొనసాగుతున్న అర్బన్ ఆరోగ్య కేంద్ర (యు పి హెచ్ సి) నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రవి కుమార్, డి ఈ రవి కిరణ్ ఏ ఈ రామన్న వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ శ్రీ గాయత్రి ఈ టెక్నో స్కూల్లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే దినోత్సవం



**గండిపేట,మహా:** మణికొండ మున్సిపాలిటీలోని గోల్డెన్ టెంపుల్ సమీపంలో గల శ్రీ గాయత్రి ఇ టెక్నో స్కూల్లో శనివారం పాఠశాల ఛైర్మన్ మధుసూదన్ మరియు డైరెక్టర్ సమీ, సీఈఓ సర్వేష్, ప్రిన్సిపల్ రచన ఆధ్వర్యంలో గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు మరియు వారి గ్రాండ్ పేరెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు క్రీడ వినోదాలతో పాటు విద్యార్థులు తయారుచేసిన పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను వీక్షిస్తూ వారి గ్రాండ్ పేరెంట్స్ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనంలో ఉద్యోగాల ఒత్తిళ్లతో విద్యార్థులు తల్లిదండ్రులు వారి పిల్లలతో పూర్తి సమయాన్ని కేటాయించకపోవడంతో పిల్లలు సమాజంలో ఈ విధంగా జీవించాలో తెలియక సతమతమవుతున్నారన్నారు. అందుకోసమే ప్రతి ఇంటిలో గ్రాండ్ పేరెంట్స్ వారి జీవిత కాలంలో ఎదుర్కొన్న అనుభవాలను వారి గ్రాండ్ చిల్డ్రన్స్ కు తెలియజేస్తూ వారి భవిష్యత్తును మంచి మార్గంలో ప్రోత్సాహించడానికి కృషి చేయాలి అన్నారు. అందుకోసమే ఈ గ్రాండ్ పేరెంట్స్ దినోత్సవాన్ని పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన ఏం.ఏం.సి.ఏ క్రీడాకారులు



**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి లోని మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీకిచెందిన క్రీడాకారులు జోనల్ రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికైనట్లు అకాడ మీ బాధ్యులు అల్లం వెంకటేశ్వర్లు, జాడి శేఖర్ తెలిపారు.అండర్ 19 విభాగంలో తోట పున్నం చంద్రు,దుర్గం రోహిత్, గూమాల వినీల్ మహబూబ్ నగర్ లో జరిగే ఎస్ జిఎఫ్ రాష్ట్రస్థాయి పో టీలకు ఎంపికైనట్లు తెలిపారు.అండర్ 17 విభాగంలో కొలిపాక హర్ష,రామ టెంకి ప్రియతమ్ ఎంపికయ్యారని వీరు ఆదిలాబాద్ లో జరిగే ఎస్ జి ఎఫ్ జోనల్ పోటీలకు ఎంపికైనట్లు వెల్లడించారు. అండర్ 14 విభాగంలో సాన సాగ మోక్షిత్, చింత నిప్పుల భువన్,మాచల విహాన్ ఎంపిక ఎంపికయ్యారని ఆదిలాబాద్ లో జరిగే ఎస్ జి ఎఫ్ జోనల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కోచ్ గౌతమ్, ఎం ఎం సి ఏ సభ్యులు అభినందించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి కన్నాలలోనే భూమిని కేటాయించాలి

**బెల్లంపల్లి పట్టణ టిడిపి అధ్యక్షుడు మణిరాం సింగ్**



**బెల్లంపల్లి, మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూలుకు కన్నాల గ్రామంలోని సర్వే నంబర్ 60లో భూమి కేటాయించి నిర్మించేలా కృషి చేయాలని బెల్లంపల్లి టిడిపి పట్టణ అధ్యక్షుడు మణీ రామ్ సింగ్ సూచించారు. రాష్ట్రప్రభుత్వం నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్కు శాంతి ఖని,65,85,డిప్, మధ్యలో 25 ఎకరాల స్థలం కేటాయించినట్టుగా పుకార్లు షికార చేస్తున్నాయని దీన్ని ఆసరా తీసుకొని భూకబ్జాదారులు కూడా పెట్రేగిపోయి కబ్జాలకు పాల్పడుతున్నారనీ పేర్కొన్నారు. బెల్లంపల్లిలో ఎక్కడ ప్రభుత్వ భూములు లేనట్టు, సింగరేణి లీజు భూములు ప్రభుత్వానికి అప్పజెప్పనట్టు, శాంతి ఖని గని అవసరాలు, భవిష్యత్తు విస్తరణ కోసం ప్రభుత్వానికి అప్పగించని సింగరేణి భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్కు కు స్థలం కేటాయించడం విడ్డూరం అని వెల్లడించారు. భవిష్యత్తులో సింగరేణి శాంతిఖనిని ఓపెన్ కాస్ట్ గా లేదా లాంగ్ వాల్ ప్రోజెక్టు మైన్ గా మార్చే ప్రణాళికలు సిద్ధం చేస్తుండగా అటువంటి స్థలంలో ఇంటిగ్రేటెడ్ నిర్మాణానికి పూనుకోవటం దురదృష్టకరం అని తెలిపారు.ఇప్పటికే మున్సిపాలిటీ, రెవెన్యూ విభాగాల వైఫల్యంతో చిరు వ్యాపారస్తులు, చేపల మార్కెట్ కోసం సింగరేణి ఫంక్షన్ హాల్ ఆనుకొని ప్రజా ధనంతో కట్టిన షెడ్లను రోడ్డు విస్తరణ పేరుతో కూల్చేసిన సంఘటన బెల్లంపల్లి ప్రజల కండ్ల ముందు కదలాడుతూనే ఉన్నదనీ,అయినప్పటికీభవిష్యత్తులో సింగరేణి విస్తరించాలనుకొనే పరిసరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు స్థలం కేటాయించడం అనాలోచితమైనదని నష్టదాయకమని పేర్కొన్నారు.కన్నాల శివార్. సర్వే నంబర్ 60లో దాదాపు 50 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. ఇప్పటికే ఈ స్థలంలో కబ్జా చేసి దర్జాగా అమ్ముకోవడమే కాకుండా కంచ నిర్మించుకొని సిమెంటు పోళ్ళు వేసి దర్జాగా అనుభవిస్తున్నారనీ దీనిపై రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ తో సహా అందరికీ ఫిర్యాదుచేసినా చెవిటి వాని ముందు శంఖం ఊది నట్టుగా దున్నపోతు మీద వాన పడినట్టుగా వ్యవహరిస్తున్నారనీ ఎద్దేవా చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరి కబ్జాలు పైరవీలు చేసి పబ్బం గడుపుకునే ఓ అనచర గణం ఈ అక్రమాలకు పాల్పడుతున్నదనేది నేటికీ బహిరంగ రహస్యమే అన్నారు. బెల్లంపల్లి పట్టణ పరిసరాల్లోని ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం అధికారులపై ఉందని గుర్తు చేశారు.అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు కన్నాల సర్వేనెంబర్ 60లో భూమి కేటాయించి అక్కడే నిర్మించడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా అధికార యంత్రాంగాన్ని , స్థానిక ఎం. ఎల్. ఏ ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మనీ రామ్ సింగ్, సి.పి.ఐ .(ఎం.ల్ ) న్యూ డెమోక్రసీ నాయకులుఎండి చాంద్ పాషా, ఎస్జీకేఎస్ కన్వీనర్ మహేందర్, రిటైర్డ్ ఎంప్లాయ్ శ్రీనివాస్,లక్ష్మణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## నార్సింగి లక్ష్మమ్మ మందిరం వద్ద ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

**గండిపేట,మహా:** స్వామియే శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణంతో నార్సింగ్ గ్రామం మారు మోగింది. శనివారం నార్సింగి గ్రామంలోని లక్ష్మమ్మ మందిరం వద్ద గండిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు మహా అభిషేక పూజలు, స్వామివారికి ఇష్టమైన నైవేద్యాలు,పలు రకాల పూలు,పండ్లు మరియు సుగంధ ద్రవ్యాలతో స్వామివారిని భక్తి శ్రద్ధలతో కొలిచారు. అనంతరం భక్తుల భజనలతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఈ మహా పడిపూజకు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో వచ్చిన అయ్యప్ప మాలధారణ చేసినా స్వాములు, మరియు భక్తులతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే రాజీనామా చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి**



**బెల్లంపల్లి, మహా:** నిరుపేదలకు కేటాయించాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో అవినీతి జరుగుతున్నదని మూడు లక్షలిస్తే ఇండ్లుఇస్తామని బేరాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకుల వైఖరికి బాధ్యతగా వహిస్తూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సీనియర్ న్యాయవాది కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు.శనివారం రోజు బెల్లంపల్లి లోని బిజెపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్రూమ్ లను ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆయన అనుచరులు అమ్ముకోవడం సిగ్గు చేటన్నారు.కాంగ్రెస్ నాయకులే స్వయంగా డబ్బులు డిమాండ్ చేస్తున్న వీడియోలు బయటకు వచ్చిన విషయం విధితమే అన్నారు. ఇంత నిర్లజ్జగా ఎమ్మెల్యే వినోద్,కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ఎమ్మెల్యే వినోద్ కు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. ఆయన వెంటనే రాజీనామా చేయాలని కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. అదే విధంగా వారి పార్టీ పదవులను సైతం అమ్ముకుంటున్నారని, ఉన్నత స్థాయి నాయకులకు సైతం వాటాలు పోతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో కూడా అవినీతి జరుగుతున్నదని అన్నారు. యాభై వేల రూపాయలు ఇస్తేనే ప్రొసీడింగ్స ఇస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు,వారి బంధువులకు మాత్రమే ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో రోడ్డు వెడల్పు పేరుతో చిన్న వ్యాపారుల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. అవసరం లేకున్నా దుకాణాలను తొలగిస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు.ఎమ్మెల్యే వినోద్, ఆయన పి.ఏ లు, కాంగ్రెస్ నాయకులు కొంత మంది అధికారులు కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. చిన్న వ్యాపారులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వినోద్ కు సమస్యలు విన్నవించుకుందామంటే హైద్రాబాద్ లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఎమ్మెల్యే కు ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదన్నారు.ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి అని ఏమాజి డిమాండ్ చేశారు. అవినీతి వ్యవహారంలో జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లక్కీ డ్రా పద్ధతిలో కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోవర్ధన్, అజ్మీరా శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, నవీన్ కుమార్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## బిర్సా ముండాకు కాంగ్రెస్ నాయకుల నివాళ్లు

**ఆదిలాబాద్ మహా :** ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా చిన్న వయసులోనే బ్రిటీష్ వాళ్లను గడగడలాడించిన గొప్ప ధైర్యశాలి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు అన్నారు. బీహార్, ఝార్ఖండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించిన పోరాట యోధుడని అన్నారు. 22 ఏళ్ల వయసు లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించి భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడాం రాంకిషన్, పెందూర్ మోహన్, ఆత్రం భూమన్న, ఎంఏ షకీల్, ఖయ్యుం, అస్భాత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, మహా :** వృద్ధులు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా శనివారం ఐ.బి. చౌరస్తా నుండి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా విద్యాధికారి యాదయ్య, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, తదితర అధికారులు, వృద్ధులతో కలిసి వాకథాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధులు తమ జీవితంలో ఎదురైన సవాళ్లను అధిగమించి ఎంతో అనుభవంతో తమ పిల్లలకు భవిష్యత్తు మార్గాలను సూచిస్తారని తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, వయో వృద్ధులు హక్కులు, చట్టంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వృద్ధులు తమ యవ్వనంలో చేసిన అభివృద్ధి ఫలాలను మనం అనుభవిస్తున్నామని తెలిపారు. నవంబర్ 21 నాడు పోలీస్, సంక్షేమ శాఖల సమన్వయంతో వయోవృద్ధులకు వారి హక్కులు, చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వయోవృద్ధులకు పోలీస్ శాఖ నుండి చట్టం ప్రకారం సంక్షేమ శాఖ పరిధిలో సహాయం చేసేందుకు ముందుంటామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తులు, ఉద్యోగాలు ఇప్పించి తర్వాత వారి నిరాదరణతో పోషణ కష్టంగా మారే పరిస్థితులు వస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు.

# జీఎస్‌టీ 2.0 ఎఫెక్ట్: నెలరోజుల్లో నాలుగు లక్షల వెహికల్స్!



న్యూఢిల్లీ: పండుగ సీజన్ డిమాండ్, జీఎస్‌టీ 2.0 అమలు కారణంగా ధరలు దిగిరావడంతో ఆటో కంపెనీలు అక్టోబర్‌లో డీలర్లకు రికార్డు స్థాయిలో వాహనాలను సరఫరా చేశాయని భారత ఆటోమొబైల్ తయారీదారుల సమాఖ్య (సియామ్) తెలిపింది. ప్యాసింజర్ వాహనాలు, ద్విచక్ర వాహనాలకు సంబంధించి ఇప్పటివరకు ఒక నెలలో ఇవే అత్యధిక టోకు విక్రయాలు అని పేర్కొంది. సియామ్ గణాంకాల ప్రకారం.. గత నెలలో కంపెనీల నుంచి డీలర్లకు మొత్తం 4,60,739 ప్రయాణికుల వాహనాలు సరఫరా అయ్యాయి. గతేడాది ఇదే అక్టోబర్ సరఫరాలు 3,93,238 యూనిట్లతో పోలిస్తే ఇవి 17% అధికంగా ఉన్నాయి. వార్షిక ప్రాతిపదికన ద్విచక్రవాహనాల సరఫరా 2% పెరిగి 22,10,727 యూనిట్లకు చేరింది. స్కూటర్ల సరఫరాలు 7,21,200 యూనిట్ల నుంచి 8,24,003కు చేరాయి. అయితే మోటార్ సైకిళ్ల విక్రయాలు 4% తగ్గి 13,35,468 యూనిట్లకు పరిమితమయ్యాయి. త్రిచక్ర వాహనాల టోకు విక్రయాలు 6% పెరిగి 81,288 వాహనాలకు చేరాయి. ''వ్యవస్థలో కొంత రవాణా సరఫరా సమస్యలున్నప్పటికీ.., అక్టోబర్‌లో ప్యాసింజర్, టూ వీలర్స్, త్రీవీలర్స్‌లు రికార్డు స్థాయిలో డీలర్లకు సరఫరా అయ్యాయి. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్‌టీ రేట్ల తగ్గింపు అమల్లోకి రావడంతో వాహనాల కొనేవారి సంఖ్య పెరిగింది. అందుకే రిజిస్ట్రేషన్లు హోల్‌సేల్ కంటే అధికంగా నమోదయ్యాయి'' అని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మీనన్ తెలిపారు.

# భవిష్యత్‌పై ఉద్యోగుల మనోగతం ఇదే!



భారత్‌లో పని సంస్కృతి మార్పు క్రమంలో ఉందని, భవిష్యత్తు అంతా ప్రయోగాత్మక పని విధానాలు, పరిస్థితులకు అనుణంగా మార్పులను స్వీకరించే వారిదేనని మెజారిటీ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. ఇండీడ్ కోసం వాలువోక్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. ఈ సర్వేకు సంబంధించి వివరాలతో 'వర్క్‌ప్లేస్ ట్రెండ్స్ రిపోర్ట్ 2025' విడుదలైంది. ప్రయోగాత్మక పని నమూనాలు, పరిస్థితులకు అనుగుణంగా మారే వారికే భవిష్యత్తు ఉంటుందని 58 శాతం మంది భారత ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. రివర్స్ మెంటారింగ్ (సీనియర్లకు జూనియర్ల మార్గదర్శనం), మైక్రో రిటైర్మెంట్ (కెరీర్‌లో స్వల్ప విరామాలు), ఏఐ మూన్‌షైనింగ్ (జాబ్ టాస్కుల కోసం ఏఐని గోప్యంగా వినియోగించడం), ఏఐ వాషింగ్, స్కిల్ నోమడిజమ్ (పనికి సంబంధించి కొత్త నైపుణ్యాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం) వంటి కొత్త పని ధోరణులును ప్రయోగాత్మక పని నమూనాలుగా ఈ నివేదిక అభివర్ణించింది. 2,584 మంది ఉద్యోగులు, 1,288 సంస్థల అభిప్రాయాలను ఈ సర్వే కోసం పరిగణనలోకి తీసుకున్నారు.

### వృద్ధికే ప్రాధాన్యం..

వృద్ధికే మొదటి ప్రాధాన్యమని ప్రతి ఐదుగురు భారత ఉద్యోగుల్లో ఇద్దరు భావిస్తున్నారు. ముఖ్యంగా ఎప్పటికప్పుడు అదనపు నైపుణ్యాలు నేర్చుకోవడం, రోజువారీ విధులతో ఏఐని అనుసంధానించడం వంటివి అనుసరిస్తున్నారు. తమ కష్టాన్ని గుర్తించడం వరకే కాకుండా.. కొత్తగా నేర్చుకునేందుకు, తమని తాము తిరిగి ఆవిష్కరించుకునేందుకు గాను కొంత సమయం కేటాయింపు, ప్రస్తుత ఉద్యోగంలో విరామం అవసరమని ఉద్యోగులు భావిస్తున్నారు. ఎప్పుడూ పనిచేసుకుపోవడం అన్న విధానానికే పరిమితం కాకుండా.. విరామం, తిరిగి నైపుణ్యాలు ఆర్జించడం వంటి కొత్త ధోరణి ఉద్యోగుల్లో కనిపిస్తోంది. 41 శాతం మంది ఉద్యోగులు తమకంటూ బలమైన సరిహద్దులు విధించుకుని, కొత్త నైపుణ్యాలు నేర్చుకుంటున్నట్టు చెప్పారు. నైపుణ్యాల పెంపునకు ఎక్కువ మంది ఉద్యోగులు ఆసక్తి చూపిస్తున్నట్టు ఇండీడ్ ఇండియా ఎండీ శశి కుమార్ తెలిపారు. వ్యక్తిగత వృద్ధి, సంప్రదాయేతర పని ఏర్పాట్లు భవిష్యత్తు కార్పొరేట్ ఇండియా ప్రధాన లక్షణాలుగా ఉంటాయన్నారు.

# మారుతి సుజుకి రీకాల్: 39వేల కార్లపై ఎఫెక్ట్!


మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్.. భారతదేశంలో విక్రయిస్తున్న గ్రాండ్ విటారాకు రీకాల్ జారీ చేసింది. ఇంతకీ కంపెనీ రీకాల్ ఎందుకు జారీ చేసింది, దీని ప్రభావం ఎన్ని కార్లపై పడింది? అనే విషయాన్ని ఈ కథనంలో తెలుసుకుందాం. 'ఫ్యూయెల్ లెవెల్ ఇండికేటర్, వార్నింగ్ సిస్టం'లలో ఏర్పడిన సమస్యను పరిష్కరించడానికి.. మారుతి సుజుకి తన గ్రాండ్ విటారాకు రీకాల్ ప్రకటించింది. ఈ సమస్య వల్ల ఫ్యూయెల్ ట్యాంక్‌లో ఎంత ఇంధనం ఉందనే విషయాన్ని ఖచ్చితంగా తెలుసుకోలేరు. తద్వారా ఎక్కడైనా ఇంధనం పూర్తిగా అయిపోతే.. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ ప్రభావం 2024 డిసెంబర్ 9 నుంచి 2025 ఏప్రిల్ 29 మధ్య తయారైన 39,506 కార్లపై ఉంటుంది. గ్రాండ్ విటారా యజమానులు.. ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి అధీకృత మారుతి సుజుకి సర్వీస్ సెంటర్‌లను సందర్శించాలి. దీనికోసం వారు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. మారుతి సుజుకి గ్రాండ్ విటారా భారత మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన హైబ్రిడ్ కార్లలో ఒకటి. దీని ధరలు రూ. 10.77 లక్షల నుంచి రూ. 19.72 లక్షల (ఎక్స్‌షోరూమ్) మధ్య ఉన్నాయి. మల్టిపుల్ వేరియంట్లలో అందుబాటులో ఉన్న ఈ కారు కొత్త డిజైన్, లేటెస్ట్ ఫీచర్స్ పొందుతుంది. అంతే కాకుండా ఇది ఆల్ వీల్ డ్రైవ్ ఎంపికలో కూడా లభిస్తుంది.






# జీవితాన్ని మార్చుకోవడానికి అత్యుత్తమ మార్గం..

వ్యాపారవేత్త, పెట్టుబడిదారుడు, రచయిత అయిన రాబర్ట్ కియోసాకి.. పలు సందర్భాల్లో ధనవంతులవ్వాలంటే ఎక్కడ ఇన్వెస్ట్ చేయాలి?, డబ్బు కూడబెడితే జరిగే నష్టం ఏమిటి? అనే చాలా విషయాలను వెల్లడించారు. ఇప్పుడు తాజాగా జీవితాన్ని మార్చుకోవాలంటే ఏమి చేయాలనే విషయాన్ని స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మీ జీవితాన్ని మార్చుకోవడానికి అత్యుత్తమ మార్గం.. మీరు పనిచేసే లేదా మీ చుట్టూ ఉన్న మనుషులను మార్చేయడమే అని పేర్కొన్నారు. కుటుంబంతో కాకుండా మీరు ఎక్కువ సమయం ఎవరితో గడుపుతారు? అని ప్రశ్నిస్తూ మూడు (ధనవంతులు?, మిడిల్ క్లాస్?, పేదవాళ్లు?) ఆప్షన్స్ ఇచ్చారు. మీరు ధనవంతులు అవ్వాలంటే.. ఉన్నతమైన ఆలోచనలు కలిగిన వాళ్లతో ఎక్కువ సమయం గడపండి. ఒక ఉద్యోగం చేసే వ్యక్తి.. మరికొంతమంది ఉద్యోగులతో కలిసి ఉంటే.. దాదాపు ఉద్యోగానికి సంబంధించిన ఆలోచనలే చేస్తారు. వారు పెట్టుబడికి సంబంధించిన విషయాలు, డబ్బు సంపాదించడానికి సరికొత్త మార్గాలను అన్వేషించరు. ఒక ధనవంతుడు.. డబ్బు, పెట్టుబడి, వ్యవస్థాపకత వంటి విషయాల గురించి ఆలోచిస్తాడు. వారు ధనవంతులవ్వడానికి.. కొత్త మార్గాలను అన్వేషిస్తారు. నేను నిరంతరం సెమినార్లకు హాజరవుతున్నాను. డబ్బు, వ్యవస్థాపకత, పెట్టుబడిపై సెమినార్లలో నేను భాగస్వాములను కలుస్తాను అని కియోసాకి పేర్కొన్నారు. కాబట్టి ఈ రోజు కెన్ మెక్‌ఎల్‌రాయ్ వంటి నా స్నేహితులు చాలా మంది లిమిలెస్ & ది కలెక్టివ్ వంటి అత్యుత్తమ సెమినార్లలో పాల్గొంటున్నారు. మీరు ఎలాంటివాళ్ల దగ్గర సమయం గడిపితే.. మీకు అలాంటి ఆలోచనలే వస్తాయని కియోసాకి స్పష్టం చేశారు. మీతో ఉన్న ఐదుమంది స్నేహితులు ఆర్థిక సెమినార్లకు హాజరవుతున్నారా? లేక ఉద్యోగులుగా ఉండటానికి అడ్వాన్స్ డిగ్రీల కోసం కాలేజీకి వెళ్తున్నారా? అని ప్రశ్నించారు. చివరగా "గుర్తుంచుకోండి, మీ జీవితాన్ని మార్చడానికి వేగవంతమైన మార్గం మీ విద్యను, తరువాత మీ స్నేహితులను మార్చడమే" అని అన్నారు.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# సైనికుల ఆకలి తీర్చే మోనోరైలు

భారత సరిహద్దుల్లో దేశం కోసం పని చేస్తున్న సైనికులకు అండగా ఇండియన్ ఆర్మీ మోనోరైలు వ్యవస్థను ఏర్పాటు చేసింది. 16,000 అడుగుల ఎత్తులో ఉన్న సైనికులకు ఆహారం, మందుగుండు సామగ్రిని సరఫరా చేసేందుకు ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు చెప్పారు. ఈ స్వదేశీ హై ఆల్టిట్యూడ్ మోనోరైల్ సిస్టమ్ ద్వారా గజరాజ్ కార్ప్స్(భారత సైన్యానికి చెందిన ఎత్తయిన ప్రాంతం)లోని సైనికులకు సర్వీసు అందిస్తున్నారు.



### కఠినమైన వాతావరణంలో..

సముద్ర మట్టానికి 16,000 అడుగుల ఎత్తులో కమెంగ్ హిమాలయాల్లో ఈ మోనోరైలును ఏర్పాటు చేసినట్లు భారత సైన్యం తెలిపింది. ఆ ప్రాంతంలోని శిఖరాలు, అనూహ్య వాతావరణం, హిమపాతం కారణంగా సరఫరా మార్గాల్లో తరచుగా అంతరాయాలు ఏర్పడేవి. దాంతో సైనికులకు ఇబ్బందులు తలెత్తేవి. ఈ సమస్యను పరిష్కరించేలా ఈమేరకు చర్యలు తీసుకున్నారు.


### గతంలో ఆహార రవాణా ఎలా జరిగేది?

కొత్త మోనోరైల్ వ్యవస్థ రాకముందు కొండలపై ఉన్న సైనికులకు ఆహారం, ఇతర సామగ్రిని అందించడం అనేది అత్యంత కష్టతరమైన పనిగా ఉండేది. చాలా సందర్భాల్లో సైనికులు లేదా స్థానిక కూలీలు తమ వీపులపై భారీ సంచులను మోసుకుని మంచుకొండలపై నడుస్తూ ప్రయాణించేవారు. ఎత్తయిన ప్రాంతాల్లో వాహనాల రవాణా కష్టం అయ్యేది. అత్యంత కీలకమైన సామగ్రిని మాత్రమే హెలికాప్టర్ల ద్వారా సరఫరా చేసేవారు. అయితే, విపరీతమైన వాతావరణ పరిస్థితులు ఉన్నప్పుడు హెలికాప్టర్లు ఎగరడం అసాధ్యం అవుతుంది.

### మోనోరైల్ వ్యవస్థ

గజరాజ్ కార్ప్స్‌కు ఈ మోనోరైలు అవసరాన్ని గుర్తించి పరిష్కారాన్ని రూపొందించారు. ఈ రైలు 300కిలోల బరువును మోయగలదు. మందుగుండు సామగ్రి, రేషన్ (ఆహారం), ఇంధనం, ఇంజినీరింగ్ పరికరాలు వంటి అవసరమైన సామగ్రి నిరంతరాయంగా, సురక్షితంగా మారుమూల పోస్టులకు చేరవేస్తున్నారు. దీన్ని పగలు, రాత్రి అనే తేడా లేకుండా అన్నివేళలా పనిచేయడానికి తయారు చేశారు. వడగండ్లు, తుపానులు వంటి వాతావరణ పరిస్థితులను కూడా తట్టుకుని ఇది పనిచేయగలదు.

# విమానంలో పాలస్తీనియన్ల నిర్బంధం



జోహన్నెస్‌బర్గ్: ప్రయాణ పత్రాల సమస్యల కారణంగా తొమ్మిది నెలల గర్భవతి సహా 150 మందికి పైగా పాలస్తీనియన్లను దక్షిణాఫ్రికా అధికారులు విమానంలోనే నిర్బంధించారు. వారు ప్రయాణించిన విమానాన్ని దాదాపు 12 గంటలకు పైగా నిలిపివేయడంతో పిల్లలు, స్త్రీలు సహా ప్రయాణికులంతా ఇబ్బందులు పడ్డారు. పాలస్తీనీయన్లు ప్రయాణిస్తున్న విమానం గురువారం ఉదయం టాంబో అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. అయితే ప్రయాణికుల దగ్గర ఉన్న పత్రాలపై ఇజ్రాయెల్ అధికారుల నుంచి నిష్క్రమణ స్టాంపులు, దక్షిణాఫ్రికాలో ఎంతకాలం ఉంటారనే వివరాలు, స్థానిక చిరునామాలు పేర్కొనలేదు. దీంతో ఇమ్మిగ్రేషన్ అధికారులు ప్రయాణికులను నిలిపేశారు. దక్షిణాఫ్రికా శోం శాఖ జోక్యంతో 'గిఫ్ట్ ఆఫ్ ది గివర్స్'అనే స్థానిక స్వచ్ఛంద సంస్థ వారికి వసతి కల్పించడానికి ముందుకు రావడంతో పిల్లలు సహా 153 మంది ప్రయాణికులను గురువారం రాత్రి విమానం దిగేందుకు అనుమతించారు. వారిలో 23 మంది ప్రయాణికులు ఇతర దేశాలకు వెళ్లారని, 130 మంది మాత్రం దక్షిణాఫ్రికాలోనే ఉన్నారని సరిహద్దు అధికారులు తెలిపారు. ప్రయాణికుల పట్ల వ్యవహరించిన తీరు ఆగ్రహాన్ని రేకెత్తించింది. 'ఇది చాలా దారుణం. నేను విమానంలోకి వచ్చినప్పుడు అది చాలా వేడిగా ఉంది. అక్కడ చాలా మంది పిల్లలు చెమటలు పట్టి అరుస్తూ, ఏడుస్తూ ఉన్నారు. దక్షిణాఫ్రికా ఇలా చేస్తుందంటే నేను నమ్మలేకున్నా. ఈ ప్రజలను కనీసం విమానాశ్రయంలోకి అనుమతించి, ఆశ్రయం కోసం దరఖాస్తు చేసుకోనివ్వాలి. ఇది రాజ్యాంగంలో కల్పించిన ప్రాథమిక ప్రాథమిక హక్కు.'అని నిలిపి ఉండగా విమానంలోకి వెళ్లివచ్చిన పాస్టర్ నిగెల్ బ్రాంకెన్ అన్నారు. ఇటీవలి కాలంలో పాలస్తీనియన్లను దక్షిణాఫ్రికాకు తీసుకొచ్చిన రెండో విమానం ఇది. తాము ఎక్కడికి వెళ్తున్నామనేది కూడా వారికి తెలియదు. విమానాన్ని నిర్వహించిన సంస్థ వివరాలు కూడా తెలియరాలేదు. ఇజ్రాయెల్ దాడుల తరువాత చాలామంది పాలస్తీనియన్లు దక్షిణాఫ్రికాలో ఆశ్రయం పొందాలని భావిస్తున్నారు. అందుకు కారణం దక్షిణాఫ్రికా చాలాకాలంగా పాలస్తీనాకు మద్దతుదారుగా ఉండటమే.

# జనంపైకి దూసుకెళ్లిన బస్సు.. ఆరుగురు మృతి



స్టాక్‌హోమ్: స్వీడన్ రాజధాని స్టాక్‌హోమ్‌లో విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. సెంట్రల్ స్టాక్‌హోమ్‌లోని ఓస్టర్‌మాల్మ్ పరిధిలోని, రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సమీపంలోని వల్లాల్లావాగెన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం మధ్యాహ్నం 3.23 గంటల ప్రాంతంలో అత్యంత రద్దీ సమయంలోఒక సిటీ బస్సు అకస్మాత్తుగా బస్ స్టాప్ క్యూలో వేచి ఉన్న జనంపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ప్రమాదానికి గురైన బస్సు సర్వీసులో లేదని, అందులో ప్రయాణీకులు ఎవరూ లేరని అధికారులు తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బస్సు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రమాదం వెనుక కారణాలను తెలుసుకునేందుకు ఆయనను ప్రశ్నిస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.స్వీడన్ ప్రధాన మంత్రి ఉల్ఫ్ క్రిస్టర్సన్ ఈ విషాద ఘటనపై విచారం వ్యక్తం చేశారు. 'బస్ స్టాప్‌లో పలువురు మరణించడం, మరికొందరు గాయపడటం తీరని విషాదం... బహుశా వారు ఇంటికి వెళ్తున్న కుటుంబ సభ్యులు లేదా స్నేహితులు కావచ్చు' అని ఆయన 'ఎక్స్' వేదికగా రాశారు. కాగా పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

# నేపాల్‌లో కొత్త సంక్షోభం: ప్రాణాల మీదకొస్తేనే పాస్‌పోర్ట్

ఖాట్మండు: నేపాల్‌ను పాస్‌పోర్ట్‌ల సంక్షోభం కుదిపేస్తోంది. పాస్‌పోర్ట్‌లను ముద్రించి అందిస్తున్న ఫ్రెంచ్ కంపెనీ ఇడెమియాతో తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకోవడంలో జాప్యం జరగడమే ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. ఇడెమియా కంపెనీతో ఒప్పందం 2025 డిసెంబర్ 21తో ముగియనుంది. తదుపరి జర్మన్ కంపెనీలైన వెరిడోస్, ముహెల్‌బౌర్ ఐడీ సర్వీసెస్ 2026 మార్చి 9 నుండి పాస్‌పోర్ట్‌లను సరఫరా చేయనున్నాయి. దీంతో ఈ రెండింటి మధ్య కాలంలో పాస్‌పోర్ట్‌లను ఎలా అందించాలనేది నేపాల్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఇడెమియా ప్రస్తుతం ఒక్కో పాస్‌పోర్ట్‌ను $10.13(రూ.898.39)కు అందిస్తుండగా, కొత్త జర్మన్ కాంట్రాక్టర్లు $8.61(రూ.763.50)కే అందించనున్నారు. ఈ ధర వ్యత్యాసం కారణంగా, నేపాల్ సర్కారుకు తక్షణ ఏం చేయాలో తోచడం లేదు. అయితే ఒప్పందం ముగిసిన తర్వాత పాస్‌పోర్టులు కావాలంటే అధిక మొత్తాన్ని చెల్లించాలని, లేదా అవసరానికి మించి ఒక మిలియన్ పాస్‌పోర్ట్‌లను కొనుగోలు చేయాలని ఇడెమియా మెలికపెట్టింది. అయితే ఒక మిలియన్ పాస్‌పోర్ట్‌లను కొనుగోలు చేస్తే, కొత్త ఒప్పందం కంటే సుమారు $152,000(రూ.1,34,79,360) అదనపు భారం పడుతుంది. చౌకగా లభించే కొత్త కాంట్రాక్ట్ ఉన్నప్పుడు పాత కంపెనీకి ఎక్కువ ధర ఇవ్వడం లేదా అధిక సంఖ్యలో కొనడం వంటి చర్యలు అధికార దుర్వినియోగం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ఇది దర్యాప్తు కమిషన్ విచారణకు దారితీస్తుందనే భయం సంబంధిత అధికారుల్లో నెలకొంది. అయినప్పటికీ పాస్‌పోర్ట్‌ల కొరతను నివారించేందుకు అధికారులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ సమస్యకు వచ్చే వారం నాటికి చట్టబద్ధమైన రీతిలో పరిష్కారం కనుగొంటామని పాస్‌పోర్ట్ విభాగం డైరెక్టర్ జనరల్ హామీ ఇచ్చారు. అలాగే, కొత్త జర్మన్ కంపెనీలు ఒప్పందపు తేదీ అయిన మార్చి 9 కంటే ముందుగానే, అంటే ఫిబ్రవరి మధ్య నుంచే పాస్‌పోర్ట్‌లను అందించేలా చర్చలు జరిగాయన్నారు. ప్రస్తుతానికి అత్యవసరంగా విదేశాలకు వెళ్లాల్సిన వారికి, వైద్య చికిత్స కోసం వెళ్లేవారికి ప్రాధాన్యత ఇస్తూ పాస్‌పోర్ట్‌లను అందిస్తున్నారు. ఫిబ్రవరి మధ్య నుండి కొత్త పాస్‌పోర్ట్‌ల ముద్రణ క్రమం తప్పకుండా జరిగితే, కొరత సమస్య ఉండదని అధికారులు భరోసా ఇస్తున్నారు.




# బీజేపీ సంచలన నిర్ణయం.. కేంద్ర మాజీ మంత్రిపై వేటు



ఢిల్లీ: కేంద్ర మాజీ మంత్రి ఆర్కే సింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ.. బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడనే ఆరోపణలతో ఆర్కే సింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన బీజేపీ.. షోకాజ్ నోటీసు జారీ చేసింది. బీహార్‌లో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తిరుగుబాటు నేతలపై బీజేపీ దృష్టి సారించింది. బీహార్‌కు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి ఆర్.కే. సింగ్ సహా ముగ్గురు నేతలపై సస్పెన్షన్ వేటు వేసింది. వారిని పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించకూడదో వారం లోపు వివరణ ఇవ్వాలంటూ కూడా ముగ్గురు నేతలకు బీజేపీ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. వారి వల్ల పార్టీకి నష్టం వాటిల్లిందని నోటీసులో బీజేపీ పేర్కొంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కారణంగానే శాసనమండలి సభ్యుడు అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్, కేంద్ర మాజీ మంత్రి ఆర్కే సింగ్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బీజేపీ అధిష్ఠానం స్పష్టం చేసింది. ఆర్కే సింగ్.. మోదీ సర్కార్‌పై విద్యుత్ మంత్రిగా, మాజీ కేంద్ర హోం కార్యదర్శిగా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీకి వ్యతిరేకంగా ఆరోపణలు గుప్పించారు.



# వచ్చే ఏడాదే రిలీజ్?

'పుష్ప 2: ది రూల్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రానికి అట్లీ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్‌తో సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ ముంబైలో జరుగుతోందని తెలిసింది. కాగా సూపర్ హీరో కాన్సెప్ట్‌తో ఈ సినిమా రూపొందుతోందని, భారీగా గ్రాఫిక్స్ వర్క్ చేయాల్సి ఉంటుందని, ఈ కారణాల వల్ల ఈ సినిమా విడుదల 2027లో ఉండొచ్చనే ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. కానీ ఈ సినిమా చిత్రీకరణ అనుకున్న సమయానికన్నా ముందుగానే పూర్తయ్యే అవకాశం ఉందని, ప్రీ ప్రొడక్షన్ వర్క్‌ను అట్లీ పక్కాగా ప్లాన్ చేయడమే ఇందుకు కారణమనే టాక్ వినిపిస్తోంది. అంతేకాదు... ప్రచారంలో ఉన్నట్లు ఈ చిత్రం 2027లో కాకుండా ఒక ఏడాది ముందే తెరపైకి వచ్చే చాన్స్ ఉందట. షూటింగ్ జెట్ స్పీడ్‌తో కొనసాగుతుండటంతో 2026లోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందట. ఇక ఈ చిత్రం షూటింగ్ షెడ్యూల్స్ విషయానికొస్తే... డిసెంబరు – జనవరి మధ్యలో ఓ కీలక షెడ్యూల్‌ను అట్లీప్లాన్ చేశారట. ఈ షెడ్యూల్ పూర్తయితే ఈ మూవీ రిలీజ్‌పై మేకర్స్ నుంచే ఓ స్పష్టత రావచ్చని ఫిల్మ్‌నగర్ భోగట్టా.

మే నాటికి షూటింగ్ పూర్తి చేసేసి, దసరాకు విడుదల చేయాలన్నది టీమ్‌ప్లాన్ అని టాక్. ఈ చిత్రంలో దీపికా పదుకోన్ ఓ లీడ్ రోల్ చేస్తున్నారు.



# రిజెక్ట్ చేశా!

'ఓం శాంతి ఓం' సినిమాతో బాలీవుడ్‌లో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది దీపికా పదుకొణె. తక్కువకాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకుంది. అయితే ఓం శాంతి ఓం కంటే ముందు చాలా సినిమా ఆఫర్లు వచ్చాయని, వాటన్నింటినీ తాను వదిలేసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో దీపిక మాట్లాడుతూ.. కొన్నిసార్లు మనం చూస్తుండగానే అన్నీ జరిగిపోతుంటాయి. నేను రెండేళ్లు మోడల్‌గా చేశాను.

## రెడీగా లేను

అప్పటినుంచే సినిమా ఛాన్సులు రావడం మొదలైంది. చాలామంది దర్శకనిర్మాతలు నన్ను సంప్రదించారు. కానీ, అప్పటికి నేను సిద్ధంగా లేను. గ్లామర్ ప్రపంచంలో మోడల్‌గా అప్పుడే కదా కెరీర్ ప్రారంభించాను. ఇక్కడినుంచి సినిమాలకు షిఫ్ట్ అవడానికి ఇంకాస్త సమయం తీసుకోవాలనుకున్నాను. అందువల్లే నాకు వచ్చిన ఆఫర్లను ఎంతో సున్నితంగా రిజెక్ట్ చేశాను. నన్ను నమ్మి ఛాన్సులిచ్చిన అందరికీ నేనెంతో కృతజ్ఞురాలిని.

## ఎప్పుడూ నేర్చుకుంటూనే..

ఓం శాంతి ఓం ఆఫర్ చేసినప్పుడు ఇదే కరెక్ట్ టైం అనిపించి సెట్‌లోకి అడుగు పెట్టాను. ర్యాంప్ వాక్ అయినా, యాక్టింగ్ అయినా.. ఎప్పుడూ ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉండేదాన్ని. ఇండస్ట్రీని, కళను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను. ఇప్పటికీ సెట్‌లో ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉన్నాను. కాకపోతే గతంలో కంటే ఇప్పుడు నేను ఎంతో స్ట్రాంగ్‌గా ఉన్నాను. అప్పుడు నేను చేసేది కరెక్టేనా? జనాలు ఏమనుకుంటారు? ఇలాంటి ఆలోచనలుండేవి. కానీ, ఇప్పుడు నాకు నచ్చింది చేస్తున్నా.. నాకు నచ్చినట్లే ఉంటున్నా అని చెప్పుకొచ్చింది. దీపికా.. ఓం శాంతి ఓం సినిమా కంటే ముందు కన్నడలో ఐశ్వర్య అనే మూవీ చేసింది. తర్వాత మళ్లీ సాండల్‌వుడ్‌లో కనిపించనేలేదు. ఈమె తెలుగులో కల్కి 2898 ఏడీ సినిమా చేసింది. అయితే కొన్ని ప్రత్యేక డిమాండ్లు చేసిందన్న కారణంతో కల్కి సీక్వెల్ నుంచి ఆమెను తప్పించారు. అలాగే ప్రభాస్ స్పిరిట్ మూవీలోనూ నటించే ఛాన్స్ వచ్చినప్పటికీ సడన్‌గా ఆ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగింది. ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ, షారూఖ్ ఖాన్ 'కింగ్' సినిమాలు చేస్తోంది.

విజయాల సంగతి పక్కనపెడితే.. అవకాశలపరంగా మాత్రం భారీ ఆఫర్లతో దూసుకుపోతున్నది అచ్చ తెలుగందం శ్రీలీల. ప్రస్తుతం ఈ భామ తెలుగు, తమిళ భాషల్లో బిజీగా ఉంది. హిందీలో కూడా రెండు పెద్ద చిత్రాల్లో నటిస్తున్నది. ఇదిలావుండగా ఇటీవలే ఈ భామ రష్మిక మందన్న నటించిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'ని వీక్షించింది. రష్మిక మందన్న పోషించిన భూమి పాత్ర తన హృదయాన్ని కదిలించిందని,

# మాటలు చాలడం లేదు!

భావోద్వేగాల్ని ఆపుకోలేకపోయానని సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. 'సాధారణంగా నేను సినిమాలపై పెద్దగా స్పందించను. కానీ 'ది గర్ల్‌ఫ్రెండ్' చూశాక నా మనోభావాల్ని తప్పకుండా పంచుకోవాలనిపించింది. భూమి పాత్రలో రష్మిక నటన మనందరి హృదయాల్ని కదిలిస్తుంది. తన బాధను మనం కూడా ఫీలవుతాము. భూమి పడే సంఘర్షణ ప్రతి మహిళ జీవితంలో కనిపిస్తుంటుంది. రష్మిక నటనను పొగడటానికి మాటలు చాలడం లేదు' అని శ్రీలీల పేర్కొంది. ఈ పోస్ట్‌పై రష్మిక మందన్న స్పందించింది. లవ్ ఎమోజీలతో శ్రీలీలకు కృతజ్ఞతలు తెలిపింది.



# స్పిరిట్ కోసం సిద్ధం!

కొద్దిరోజుల క్రితం విడుదల చేసిన ప్రభాస్ 'స్పిరిట్' ఆడియో గ్లింప్స్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'నాకో బ్యాడ్ హాబిట్ ఉంది' అంటూ ప్రభాస్ చెప్పిన డైలాగ్ హైలైట్‌గా నిలిచింది. సౌండ్‌స్టోరీ పేరుతో విడుదల చేసిన ఈ ఆడియో గ్లింప్స్‌తోనే ఈ సినిమా ఎలా ఉండబోతున్నదో హింట్ ఇచ్చారు దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా. ఈ సినిమాలో ప్రభాస్ ధిక్కార స్వభావి అయిన పోలీసాఫీసర్ పాత్రలో కనిపిస్తారని, ఇప్పటివరకు తెలుగు సినిమాలో రానటువంటి సరికొత్త ట్రీట్‌మెంట్‌తో ఆయన క్యారెక్టర్‌ను డిజైన్ చేశారని తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో సినిమా ఎప్పుడు సెట్స్‌మీదకు వెళ్తుందోనని ప్రభాస్ అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ సినిమా ఈవెంట్‌లో పాల్గొన్న దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సినిమా అప్‌డేట్‌ను అందించారు. ఈ నెలాఖరులో 'స్పిరిట్'ను సెట్స్‌మీదకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సినిమాను పర్‌ఫెక్ట్ స్క్రిప్ట్, పక్కా ప్రణాళికతో పూర్తి చేస్తారని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగాకు పేరుంది. 'స్పిరిట్' చిత్రాన్ని కూడా త్వరితగతిన పూర్తిచేసి వచ్చే ఏడాది ప్రథమార్థంలోనే ప్రేక్షకులముందుకు తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.

# పోలీసులకే సవాల్ విసిరిన ఐబొమ్మ నిర్వాహకుడు అరెస్ట్!

iBOMMA

ప్రముఖ ఆన్‌లైన్ సినిమా పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' కీలక నిర్వాహకుడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సినీ పరిశ్రమకు భారీగా నష్టాన్ని కలిగించడమే కాకుండా.. పోలీసులకు బహిరంగంగా సవాలు విసిరిన రవి ఇమ్మాడి అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రవి విదేశాల నుంచి హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకోగా పక్కా సమాచారంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్ట్ కోసం పోలీసులు గత ఆరు నెలలుగా నిందితుడి కోసం గాలిస్తున్నారు. ప్రస్తుతం అతడిని కూకట్‌పల్లి స్టేషన్‌కి పోలీసులు తరలించారు. ఐబొమ్మ వెబ్‌సైట్ వల్ల సినీ పరిశ్రమకు దాదాపు రూ.3,000 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని అంచనా. ఓటీటీల్లో విడుదలైన కొత్త సినిమాలను, అలాగే థియేటర్లలో విడుదలైన హెచ్‌డీ ప్రింట్లను సైతం ఈ వెబ్‌సైట్ అక్రమంగా పైరసీ చేసి ఉచితంగా అందిస్తూ వచ్చింది. దీంతో ఈ విషయంపై సినీ పెద్దలు పోలీసులకు దృష్టికి తీసుకువెళ్లగా.. ఇటీవలే మూవీరూల్జ్ నిర్వహాకులను అరెస్ట్ చేశారు. అయితే ఐబొమ్మని కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు ప్రకటన విడుదల చేయగా.. పోలీసులను ప్రకటనను సవాలు చేస్తూ.. ఐబొమ్మ నిర్వాహకుడు రవి బహిరంగంగా బెదిరింపులకు దిగాడు. తన వెబ్‌సైట్‌పై దృష్టి పెడితే సినీ పరిశ్రమతో పాటు పోలీసు అధికారులు, హీరోల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన సీక్రెట్‌లను బయట పెడతానని హెచ్చరించడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. ఈ బహిరంగ సవాలును పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దర్యాప్తును ముమ్మరం చేశారు. తాజాగా అతడు హైదరాబాద్ వస్తున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు అతడిని ఎయిర్‌పోర్ట్‌లో అదుపులోకి తీసుకున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com